VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

విశాలాంధ్ర

4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టరు నెం 2034

సంపుటి 12 | విజయవాడ • 26 డిసెంబరు 1962 • బుధవారం | సంచిక 259

రాష్ట్రపతి రాధాకృష్ణ ఢిల్లీకి తిరుగు ప్రయాణం

అహమ్మదాబాద్, డిసెంబరు 25

బొంబాయి, సూరత్, బరోడా, అహమ్మదాబాద్‌లలో ఒక వారం రోజులపాటు పర్యటించి రాష్ట్రపతి రాధాకృష్ణన్ నేడిక్కడ నుండి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

మీకిష్టమైన నూనెలోనూ వేసుకోండి
కాష్మీర్-కుసుం
కేశములను పెంచుటకు అకాలనెరసినవి మాయుటకు
చర్మము ఉపద్రవములకు సౌందర్యలక్ష్మి చర్మము అపాయములకు
సంజీవగుణము వంధ్యపాడి & అపూర్వ ఔషధములు
మా స్టాకిస్టుగా ఉండుటకు మీ కిష్టమేనా?

సాంఘికన్యాయం, అంతర్జాతీయశాంతి - ఇవే భారత విధానాలు

క్లిష్టకాలంలోకూడా విద్యార్థులు వివేకమూ, విచక్షణా కోల్పోరాదని కృష్ణమీనన్ ఉద్బోధ

సాంఘిక విప్లవాలు తప్పవనీ, అవి అవసరం గూడాననీ మద్రాసు సభలో ప్రసంగం

మద్రాసు, డిసెంబరు 24

అంతరంగికంగా సాంఘిక న్యాయమూ, అంతర్జాతీయంగా శాంతి భారత విధానాలనీ భారతదేశంలో సాంఘిక విప్లవాలు తప్పవనీ అవి మన దేశానికి అవసరమనీ విద్యార్థులు అత్యంత గడ్డు పరిస్థితిలోకూడా వివేకాన్ని, విచక్షణా జ్ఞానాన్ని కోల్పోరాదని మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడిక్కడ ఉద్బోధించారు

కులమత భేదాలను తొలగించడానికీ, శ్రమ గౌరవాన్ని పెంపొందింప చేసేందుకు విద్యార్థులు ఇచ్ఛాపూర్వకంగా సాధ్యమైనదంతా చేయాలని కూడా శ్రీ మీనన్ ఉద్బోధించారు భారతదేశ పౌరులందరూ సమానులేనని గుర్తించాలని ఆయన కోరారు

విద్యార్థి కాంగ్రెసు ఏర్పరచిన సమావేశంలో శ్రీ కృష్ణమీనన్ విద్యార్థులనుద్దేశించి, యింకా యీ విధంగా ఉద్బోధించారు:

అంతరంగికంగా సాంఘిక న్యాయాన్నీ, అంతర్జాతీయంగా శాంతిని కోరే విధానమే భారతదేశ విధానం సాంఘిక న్యాయానికి సంబంధించిన ఆదర్శాలను నిలబెట్టడమే వారి ధ్యేయంగా వుండాలి ఈ దేశంలో అనేక సాంఘిక విప్లవాలు తప్పవు అవి తప్పనిసరిగా అవసరము కూడా అత్యంత గడ్డు పరిస్థితిలో కూడా, విద్యార్థులు తమ వివేచనా శక్తినీ, విచక్షణా శక్తినీ కోల్పోరాదు

మనకు కొరవబడింది మన కెంత తెలుసు అనేది కాదు మనవిజ్ఞానాన్ని ఏవిధంగా ఉపయోగిస్తున్నామనేది విద్యార్థుల కార్యక్రమాలు అంతరంగికంగా క్రమశిక్షణ పెంపొందడానికి దోహదకరంగా వుండాలి పుస్తకాలను నమ్మవద్దనీ, వాటిపట్ల జాగ్రత్తగా వుండాలని ఆయన హెచ్చరించారు, ఈ పుస్తకాలు ప్రజలను వ్యర్థం చేసే బదులు వ్యర్థతను భగ్నం చేస్తాయనీ, అందులకు పుస్తకాలకు విద్యార్థులు తోడుకారాదని ఆయన చెప్పారు

భారతదేశంపై చైనా సాగించిన దురాక్రమణను గురించి శ్రీ కృష్ణమీనన్ ప్రస్తావిస్తూ, చైనాలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన నాటినుండి, ఆ ప్రభుత్వంతో భారతదేశానికి గల సంబంధాలనూ, ఆ దేశంతో, అత్యంత స్నేహపూర్వక సంబంధాలకై ఏ విధంగా ప్రయత్నించిందీ ఆయన వివరించారు. ఆయన ఇంకా యీ విధంగా చెప్పారు:

కాని చైనా మన భూభాగాన్ని ఉల్లంఘించింది మన భూభాగాన్ని హస్తగతం చేసుకుంటుందని "తతి కృషి మైన వాదనలు చేస్తూ చైనా మన భూభాగంపై దాడి చేసింది మన సైన్యం వీరోచితంగా పోరాడటమే గాకుండా, అత్యంత పట్టుదలతో పోరాడింది

ప్రజాతంత్ర ప్రాతిపదికపై మాత్రమే భారతదేశం ఒక బలీయమైన దేశంగా మనగల్గుతుంది సాంఘిక న్యాయమున్నది

(మిగతా 2వ పేజీలో)

మంగోలియా - చైనా సరిహద్దు సమస్య

ఒప్పందానికి సర్వాధికారాలూ చౌ ఎన్-లైకి దఖలు

హాంకాంగ్, డిసెంబరు 24

జపాన్, మంగోలియా ప్రజారిపబ్లిక్‌ల మధ్య సరిహద్దు ఒప్పందంపై సంతకం చేయటానికి సర్వాధికారాలూ కలిగిన రాయబారిగా చైనా ప్రధాని చౌ ఎన్ లైను నియమించినట్లు సమాచార వార్తాసంస్థ ప్రకటించినట్లు తెలుసోంది

అధికలాభాలు కోరటం ప్రజా విద్రోహ చర్య

భద్రాచలం తాలూకా గ్రామాధికార్లకు నెలవారి వేతనాలు

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తరువు

హైద్రాబాద్, డిసెంబరు 25

రివెన్యూబోర్డు చేసిన సూచన ప్రకారంగా భద్రాచలం తాలూకాలోని గ్రామాధికారులు గ్రామ నౌకరులకు నెలవారి పద్ధతిపై ప్రతిఫలం ముట్టజెప్పడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది

ఆంధ్ర ప్రాంతంలోని గ్రామాధికారులకు, గ్రామ నౌకరులకు కలిగించిన సదుపాయాలను భద్రాచలం, నూగూరు తాలూకాలలోని గ్రామాధికారులు, గ్రామ నౌకరులకు కూడా కలిగించాలని తెలంగాణా వతందార్ల సంఘం చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని రివెన్యూ బోర్డు ఈ సూచన చేసింది

ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులో భద్రాచలం తాలూకాలో 22 మంది పట్వారీలకు నెలకు రు 10 ల వంతు, 62 మంది పటేళ్ళకు నెలకు రు 5 ల వంతున, 89 మంది గ్రామ నౌకర్లకు నెలకు రు 5 ల వంతున వేతనం యివ్వాలని ఆదేశించింది

నూగూరు తాలూకాలోని గ్రామాధికార్ల, గ్రామ నౌకర్ల వేతనాల విషయాన్నికూడా పరిశీలించి, సాధ్యమైనంత త్వరలో విస్తరంగా నివేదిక పంపవలసిందిగా ప్రభుత్వం రెవెన్యూబోర్డును ఆదేశించింది

మంగోలియా ప్రధాని చైనాకు రాక

పెకింగ్, డిసెంబరు 25

మంగోలియా ప్రధానమంత్రి కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి యుమ్‌జాగిన్ చైనా ప్రధాని చౌ ఎన్ లైతో సరిహద్దు ఒప్పందం మీద సంతకం పెట్టటానికి నేడిక్కడకు వచ్చారు

ఐరాసహెలికాప్టర్ పై కాటంగాలో దాడి

కాల్పుల ఫలితంగా ఒక భారతీయ సైన్యాధికారి మృతి

లియోపాల్డ్‌విల్లే, డిసెంబరు 24

[illegible] శేషు కాటంగా గాలిగుమ్మటం దళం కాల్పులు జరిపి లోకు దిగేటట్టు చేశాయి హెలికాప్టర్‌లో ఉన్న వారిని విపరీతంగా కొట్టాయి హెలికాప్టర్ పై జరిపిన కాల్పులు ఫలితంగా గాయపడిన ఒక భారతీయ సైన్యాధికారి మృతి చెందినట్టు సమాచారం హెలికాప్టర్‌లో ఉన్నవారిని మొదట కాటంగా అధికారులు అరెస్టు చేశారు హెలికాప్టర్‌ను కూడా ధ్వంసం చేయ ప్రయత్నించారు.

హెలికాప్టర్‌లో ఆస్ట్రేలియా భారతీయులు, [illegible] తెలుస్తోంది

కాని ఆ తరువాత వదలివేశారు హెలికాప్టర్ తిరిగి ఇక్కడ విమాన ప్రధాన కార్యస్థలానికివచ్చి చేరింది.

హెలికాప్టర్ పై కాల్పులు జరిపిన ఫలితంగా చనిపోయిన భారతీయ సైన్యాధికారి పేరు వెల్లడించలేదు

కాటంగా సైన్యానికి విమాన తీవ్ర విరమణ తెలియజేసింది

గుంటూరులో ముఖ్యమంత్రికి లక్షన్నర రక్షణ నిధి

గుంటూరు, డిసెంబరు 24

శ్రీమాన్, పురుషులూ ఉత్సాహంతో దేశరక్షణ నిధికి గాను నిన్న, మన బంగారపు నగల రూపంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డికి నేడిక్కడ జరిగిన బహిరంగ సభలో బహూకరించారు.

దేశ రక్షణనిధి వసూళ్ళ కార్యక్రమం ఆ సభలో ఒక గంట సేపు సాగింది నగదూ [illegible] రు 6 వేలు, చెక్కులు [illegible] రూపాయల బంగారంతో పాటు, [illegible] బంగారంతో పాటు [illegible] లక్షన్నర రూపాయలకు పైగా ముఖ్యమంత్రికి బహూకరించింది

దేశ గౌరవాన్ని, ప్రతిష్ఠనూ కాపాడడానికి గాను, ధనికులు మరింత ఉదారంగా విరాళాలివ్వడానికి ముందుకు రావలసిందిగా ముఖ్యమంత్రి ఆ బహిరంగ సభలో విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుల అరెస్టు

కలకత్తా, డిసెంబరు 23

పశ్చిమ బెంగాల్‌లో మరో ముగ్గురు కమ్యూనిస్టు నాయకులను నేడిక్కడ భారత రక్షణ చట్టంక్రింద పోలీసులు అరెస్టుచేశారు.

శ్రీమతి ఇలిజాముత్ర (శాసన సభ్యురాలు), శ్రీ నిర్మల బాగోలా (శాసన మండలి సభ్యుడు, ప్రొఫెసర్ సరిహారి కిఎం జ్

ధూమపాన 'ఆధారం'
బిందులో ధూమపానం తగునా?
మర్యాదైన బిందులయందు ధూమపానం ఈనాడు నిషేధం కాదు ప్రతిష్ఠానమందును సిగరెట్ గాని బీడీపాత్రగాని వుంచబడిన యెడల మీరు నిరాటంకంగా ధూమపానం చేయవచ్చును బీడీపాత్ర ఉంచబడనప్పుడున్ను సిగరెట్లు అందరికీ పంచబడనప్పుడున్ను మీ స్వంత సిగరెట్ ముట్టించుకుంటుట మంచి మర్యాద
ధూమపానమునకు బహుకాలమునుండి మంచి అభిరుచిగలవి
పనామా
Panama 20 CIGARETTES
ప్రత్యేక నమూనా కర్తలు
గోపాల్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ



విశాలాంధ్ర

తటస్థ వైదేశిక నీతి ప్రాశస్త్యం

చైనా దురాక్రమణవల్ల ఏర్పడ్డ జాతీయ సంక్షోభాన్ని అసరాగా తీసుకొని, భారతదేశ తటస్థవిదేశాంగ విధానంమీద అభివృద్ధి నిరోధకులు తలపెట్టిన దాడి ఇంతింతగాదు

ముఖ్యంగా, మొన్న కొలంబో సమావేశంజరిగినప్పటినుంచి వీరు 'భారతదేశం పశ్చిమ రాజ్యాలతో సైనిక ఒడంబడిక చేసుకోవాలని' బాల ఉధృతంగాను, బాహాటంగాను ప్రచారం ప్రారంభించారు

"చైనా మళ్ళీ వారం రోజులో భారతదేశం మీద విరుచుకుపడబోతోంది గనుక తక్షణం పశ్చిమరాజ్యాలతో సైనికసంధి చేసుకోవాలని" రాజాజీ "మనది పశ్చిమరాజ్యాలదీ ఒకే ధర్మమ"ని ఆచార్య రంగా "దురాక్రమణదారుని దుష్టబలం ముందు తటస్థవిధానం తుప్పుపట్టిపోయింద"ని అశోక మెహతా "భారతప్రజలు పశ్చిమరాజ్యాలతో గాఢమైత్రిని వాంఛిస్తున్నార"ని లోహియా, "ఇక సంప్రతింపులు కట్టిపెట్టమ"ని జనసంఘ నాయకుడు వాజ్‌పాయి, "భారతదేశ తటస్థ విధానంవల్లనే పశ్చిమ రాజ్యాలు పాకిస్తానుకు మద్దతిస్తున్నాయి గనుక వాటికయిష్టం కలిగించే విధానం వదలుకోవాలి"ని ఆర్ యస్ యస్ నాయకుడు గోల్వాల్కరూ ఇలా దేశంలోవున్న అభివృద్ధి నిరోధక శక్తులన్నీ ఒక్క పెట్టున తటస్థ వైదేశికనీతిమీద విరుచుకుపడుతున్నాయి

ఇదంతా, భారతదేశం తటస్థ విధానాన్ని వదలుకొనేలా [illegible] సామ్రాజ్యవాద శిబిరంలోకి [illegible] డానికి, ఒకప్లానుప్రకారం జరుగుతున్న ప్రయత్నమే నన్నదంలో సందేహంలేదు

ఈ ప్రమాదం గమనించి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ప్రధాని నెహ్రూ ఇంకా అనేకమంది కాంగ్రెసునాయకులూ మంత్రులూ దేశం పలుమూలలా అభివృద్ధి నిరోధక వరాల దాడిని ఎదుర్కొంటూ ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో తటస్థవిధానమే భారత దేశానికి శరణ్యమనీ, అదే భారత స్వాతంత్ర్యానికి ప్రపంచ శాంతికి క్షేమదాయకమనీ పెద యెత్తున ప్రబోధం చేయడం ప్రశంసనీయం

"తటస్థ విధానమంటే అర్థం సైనిక కూటములో చేరకపోవడం భారతదేశం అవలంబించే విధానం ఒక స్వతంత్ర విధానం దాన్ని నిర్ణయించేది మా మిత్రదేశాలు కాదు, మా అంతట మేమే దాన్ని నిరయించుకొంటాం తటస్థవిధానం మాకూ, ప్రపంచ శాంతికి క్షేమదాయకమని మా అభిప్రాయం మా విధానాన్ని కొన్ని దేశాలు మొదటో ఆక్షేపించినా, ఇప్పుడు గుర్తించాయి మేము అది ఎందుకు వదలుకోవాలో హేతువు కన్పడటం లేదు" అని ప్రధాని నెహ్రూ మొన్న జపాన్ పత్రికా ప్రతినిధితో చెప్పిన విషయాలు గమనించదగినవి

"భారతదేశం అవలంబించిన తటస్థవిధానం బలహీనమైనదని కాదని ఎంతో శక్తివంతమైనదనీ రుజువయింది ఇది ఒక రాజకీయ విశ్వాసమో, గురి తుదిరిన ఔషధమో కాదు దేశ పరిస్థితుల నుండి ఉద్భవించిన ఒక గొప్ప రాజకీయ విధానం. నేడు ప్రపంచంలో ఉన్న ఉద్రిక్తతలను తగించడానికి ఇదిఒక అంతర్జాతీయ అవశ్యకత" అని మాజీరక్షణ మంత్రి శ్రీ కృష్ణమేనన్ అన్న మాటలు అభివృద్ధి నిరోధకుల

పత్తర్ ఘుట్టి యార్డ్ ఫ్యాక్టరీమూసివేతపై శ్రీ ఎ. ఆర్. దేవరాజ్ ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 24

పత్తర్ ఘుటియార్డ్ ఫ్యాక్టరీ మూసివేతపై శ్రీ ఎ ఆర్ దేవరాజ్ నిన్న తగ్రింది ప్రకటన చేశారు:

ఈ ఫ్యాక్టరీని మూసివేసినందువల్ల ఇందులో పనిచేసే 40 మంది కార్మికులు నిరుద్యోగులయ్యారు ప్రభుత్వ తరఫున డివ్యూటీ లేబర్ కమిషనర్ శ్రీ శివశంకరరెడ్డి కార్మికుల తరపున శ్రీ కె యల్ నరేంద్ర, శ్రీ యూ, అమ్ యజమాని, మేనేజరుతో మాడిన సంయుక్త సమావేశంలో ఒక ఒప్పందం కుదిరింది ఆ సందర్భంగా యజమాని ఈ ఫ్యాక్టరీని మూసివేసి, ఏదో కొత్త వ్యాపారం పాగించ దలచినట్లుగా చెప్పాడు ఆనాడు జరిగిన ఒప్పందం ప్రకారం యజమాని కార్మికులకు ఒక నెల ముందుగా నోటీసు ఇవ్వడానికి, వేతనం పారితోషికం బగేరాలన్నిటిని సంవత్సరంలో 15 రోజుల వేతనం ఆధారంగా గాని లేదా సర్వీసునుబట్టిగాని యివ్వడానికి, అలాగే చట్టప్రకారంగా కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించడానికి అంగీకరించాడు

అంతేగాక యజమాని తిరిగి ఫ్యాక్టరీని తెరిచి నడిపించేటట్లయితే ఈ కార్మికులందరినీ పనిలోకి తీసుకోవడానికి కూడా అంగీకరించాడు తిలాగే ఏడాదా కొత్త వ్యాపారం ప్రారంభించేటట్లయితే ఈ కార్మికులకు ప్రాధాన్యతి యివ్వడానికి సమ్మతించాడు

విధాదాస్పదంగావున్న దీపావళి పండగ సెలవువాటి వేతనా లివ్వడానికి కూడా యజమాని నొప్పుకున్నాడు.

అంచేత యజమానులు ఈ ఒప్పందాన్ని మన్నించుతారని మనం కోరుతున్నాం కార్మికులకు ప్రాధాన్యతి యివ్వడానికి సమ్మతించారు.

విధాదాస్పదంగావున్న దీపావళి పండగ సెలవువాటి వేతనా లివ్వడానికి కూడా యజమాని నొప్పుకున్నాడు.

అంచేత యజమానులు ఈ ఒప్పందాన్ని మన్నించుతారని మనం కోరుతున్నాం.

కాశ్మీరు సమస్యపై కమ్యూనిస్టుపార్టీ వైఖరి

జలంధర్, డిసెంబరు 24

"పాకిస్తాన్ భారతదేశాలమధ్య వివాదాలన్నీ సంప్రతింపులద్వారా పరిష్కరింపబడాలని కమ్యూనిస్టు పార్టీ విశ్వసిస్తున్నది అయితే దాని అంగీకారం ప్రాథమికం, న్యాయబద్ధమైన శాంతి పునరుద్ధరణకు అవసరమైన పరిస్థితులను కలగజేయడం కోసం కాశ్మీరు పై తన హక్కులన్నీ భారతదేశం కాశ్మీరు పై తన హక్కులన్నింటిని వదలుకోవడానికి ఉద్దేశించబడినవి

భారతదేశం కేవలం దిగుమతి చేసుకునే ఆయుధాలమీద మాత్రమే ఆధారపడకుండా, తన రక్షణ పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవాలి

ప్రచారానికి చక్కటి జవాబు

అలాగే "భారతదేశం అవలంబించిన అలీనవిధానమూ తటస్థ విధానమూ ప్రపంచంలో గొప్ప నైతిక, రాజకీయ ప్రతిష్ఠను సంపాదించుకొన్నాయి' అని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ చేసిన ప్రశంసా భారత తటస్థ విధానం ప్రపంచ శాంతి పరిరక్షణకు ఎంతో దోహదకరమని ఫ్రాన్సు ఇటలీ జెకోస్లోవేకియా, బలేరియా స్పెయిన్ మొదలైన అనేక కమ్యూనిస్టు పార్టీలు నాయకులిచ్చిన జేజేలూ, ఆఫ్రికా ఆసియా తటస్థ రాజ్యాలు భారత చైనా వివాదాన్ని సంప్రతింపుల ద్వారా పరిష్కరించడానికి కనబడుతున్న అనాసక్తి ప్రత్యేకించి పేర్కొనదగినవి

వీటినిబట్టి భారతదేశం అవలంబించిన తటస్థ విదేశాంగవిధానం ప్రపంచంలోశాంతిప్రియులప్రశంసలనుఎంతగా చూరగొన్నదో నుస్పష్టం

ఐనా భారతదేశంలోని అభివృద్ధి నిరోధకులు మాత్రం తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం భారతదేశాన్ని సైనిక కూటములో బంధించాలని కలలు కంటూనే వున్నారు

దేశం యావతూ ఏకశక్తిగా ఈ కుట్రల్ని ప్రతిఘటించి భారత తటస్థ విధానాన్ని స్వతంత్ర ప్రతిపత్తిని భద్రంగా కాపాడుకోవడమే నేటి కర్తవ్యం.

రక్షణ నిధి:

గుడివాడలో లక్ష రూపాయలూ, మంగళగిరిలో రు. 30 వేలూ నిధి

జనవరి 26 నాటికి మూడున్నర కోట్లు వసూలయ్యేటట్టు విరివిగా విరాళాలివ్వమని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

విజయవాడ, డిసెంబరు 23

కృష్ణాజిలా గుడివాడలో రక్షణనిధికి రు 63 వేలు, గుంటూరు జిలా మంగళగిరిలో సుమారు రు 30 వేలు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి అందజేయ బడ్డాయి గుడివాడలో మరొక రు 30 వేలకు మూడు చెక్కులు ఇవ్వబడ్డాయి అంటే అక్కడవెక్కచోట సుమారు లక్ష రూపాయలివ్వ బడ్డాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగార్లకు నిన్న గుడివాడ మున్సిపాలిటీవారిచే పౌర సన్మానం జరిగింది మునిసిపల్ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్యగారు సన్మానపత్రం చదివారు. గుడివాడ పంచాయతీ సమితి తరపున శ్రీ అడుసుమల్లి సుబ్బాన్నేశ్వరరావుగారు శ్రీ సంజీవరెడ్డిగారికి మరొక సన్మాన పత్రము సమర్పించారు ఎట్టణంలోవున్న రూర్బన్, పశు సంవర్ధక శాఖల కాంగ్రెస్ సంఘాలు, పట్టణ కాంగ్రెస్ సంఘం, తాలూకా కాంగ్రెస్ సంఘం తరపున కూడా ముఖ్యమంత్రికి సన్మాన పత్రాలు యివ్వబడినవి

సభకు శ్రీ నొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు

అనంతరం గుడివాడమునిసిపల్ చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్యగారు గుడివాడలో ఏర్పడిన రక్షణనిధి కమిటీ తరపున పట్టణంలో వసూలు చేసిన రు 27807 లు, డ్యాన్సుపోగ్రాంద్వారా రక్షణ నిధికి వసూలుచేసిన మొత్తం రు 36278 లు చేరి మొత్తం రు 63580 చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించారు శ్రీ బొప్పన హనుమంతరావు ఎం ఎల్ ఏ గారు 10 వేల రూపాయల చెక్కును ముఖ్యమంత్రికి సమర్పించారు. గుడివాడ పంచాయతీ సమితి రు 10 వేలకు, మోటూరు పంచాయతీ సమితి రు 10 వేలకు ముఖ్యమంత్రికి చెక్కులు సమర్పించారు

ఇదిగాక యింకా కొంతమంది డబ్బు, మరికొంతమంది వుంగరాలు సమర్పించారు

మోహన్ అండ్ కో వారు ఒక రేడియో, మహమ్మద్ గౌస్ బేగ్‌గారు ఒక రేడియో యిచారు. మహాకవి భమిడిపాటి రాధాకృష్ణ, గాంధీ బొమ్మల పటాలు యిచ్చారు

(శ్రీ కురాకుల) భుజంగరావుగారుముఖ్యమంత్రి శ్రీ [illegible] శ్రీ కటూరి సత్యనారాయణరావుగారు రు 2500 లకు వజ్రాలు ఒక పాపకు బహూకరించిన ఒక బొమ్మ పాటపెట్టగా శ్రీ అడుసుమల్లి విశ్వేశ్వరరావుగారు రు 1 00 లకు పాడారు మహమ్మద్ గౌస్‌గా సమర్పించిన రేడియోను శ్రీ మూగంటి అంకినీడుగారు రు 1200 లకు పాడారు మోహన్ అండ్ కో వారు యిచ్చిన రేడియోను శ్రీ పర్వతి వేణి బసవశంకరంగారు రు 800 లకు పాడారు గాంధీ, సెహ్రూ, రాధాకృష్ణన్ ఫొటోలను శ్రీ గులాబ్‌చంద్ మహేశ్వరీ మిల్ గారు రు 1020 లకు పాడారు వేలంపాటలను సభాధ్యక్షులు శ్రీ నొట్టిపాటి బ్రహ్మయ్యగారు నిర్వహించారు.

జనవరి 26 నాటికి రు 3½ కోట్ల నిధికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

అనంతరం ముఖ్యమంత్రిమాటాడుతూ దేశరక్షణకు ఉద్యోగంగా విరాళాలు యిచ్చినవారిని శ్లాఘించారు దేశంలో గొప్పవారికన్నా కార్మికులు, పేద రైతులు ఎక్కువగా విరాళాలు యిస్తున్నారని తెలిపారు బోధన్ పంచదార ఫ్యాక్టరీ కార్మికులు విరాళంగా యిచ్చిన 4 లక్షల రూపాయల విషయాన్ని ఆయన ప్రస్తావించారు గాంధీజీమహాత్ముని పిలుపు మేరకు స్వాతంత్ర్య పోరాటంలో ముందున్నది ఆంధ్రదేశమన్నారు ఈనాడు దేశరక్షణకు ఎక్కువ విరాళాలిస్తున్నదీ పేదవారేనని, పేదవాడు యిచ్చిన ఒక రూపాయి లక్ష రూపాయలతో సమానం అని శ్రీ సంజీవరెడ్డిగారు అభినందించారు.

దేశరక్షణకు డబ్బుతోపాటు ఎక్కువ పంటలు పండించవలసిందిగాను, కార్మికులు ఎక్కువ ఉత్పత్తి చేయవలసిందిగాను కోరారు

వరకట్నం ధరలు పెంచకుండా న్యాయమైన లాభాలు పొంది వస్తువులు అమ్మవలసిందిగా కోరారు.

గుడివాడ పౌరులు ఇంకా ఉదారంగా విరాళాలు ఇవ్వాలనీ, ఇంకా కనీసం 2 లక్షలవరకూ యివ్వాలనీ కోరారు జనవరి 26 వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ 3½ కోట్ల రూపాయలు వసూలుచేయాలనీ, అందుకు అందరు సహకారం చేయాలని కోరారు

ముఖ్యమంత్రి వెంట శ్రీ దల్లి పల్లి రాజా, శ్రీ మేకా రంగయ్యనాయుడు, శ్రీ జి యస్ రాజు, యింకా అనేకమంది ప్రముఖులు విచ్చేశారు.

మంగళగిరిలో రు 30 వేల నిధి

మంగళగిరి, డిసెంబరు 24

గుంటూరుజిలా మంగళగిరి పట్టాలో రక్షణనిధికి వసూలైన రు 63 వేలు, గుంటూరు జిలా మంగళగిరిలో సుమారు రు 30 వేలు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి అందజేయ బడ్డాయి గుడివాడలో మరొక రు 30 వేలకు మూడు చెక్కులు ఇవ్వబడ్డాయి అంటే అక్కడవెక్కచోట సుమారు లక్ష రూపాయలివ్వ బడ్డాయి

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మద్యనిషేధ మంత్రి శ్రీ అప్పారావు, ఆరోగ్యమంత్రి శ్రీ శివరావు సహకార, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు రక్షణనిధి కిరణార్థం కృష్ణా జిల్లాలో పర్యటిస్తూ 23 వ తారీఖు బందరు వచ్చారు ఆ సందర్భంగా ముఖ్యమంత్రికి పురపాలక సంఘంవారు పౌరసన్మానం జరిపారు అందులో వారు మూడులోక్కలు కోరారు (1) బందరు నుండి ఎల్ వి పి డివిజనల్ ఆఫీసు విజయవాడకు మార్చరాదనీ, (2) బందరు మునుసిపాలిటీ ఎత్తుపెంచాలనీ విద్యారణ్యసమాజానికి, (3) మొట్టమొదటి అసెంబ్లీకి కొట్టుకుపోయిన రోడ్లు మరమత్తుకు 1 లక్ష రూపాయలు గ్రాంటుగా యివ్వాలనీ కోరారు

దీనికి జవాబిస్తూ ముఖ్యమంత్రి మొదటి కోరిక విషయం కేంద్ర ప్రభుత్వ వ్యవహారం గావున వారితో సంప్రదించి మన్నాక రెండవదానికి మరుసటి ఎత్తుకునేందుకు డబ్బు లేనందున విచారణ అనవసరమనుకుంటా మన్నాను మూడవదానికి ఆంధ్రోద్యోగస్థరాల దృష్టిలో ప్రజాసేవల అవసరాలకి డబ్బులేక కొన్ని పనులు కాయిదాపడే మాదం వచ్చింది కాబట్టి ఎంతివరకు సాధ్యమో చెప్పలేమన్నారు

తరవాత కాంగ్రెసు ఆఫీసులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ రక్షణనిధికి ఆంధ్రప్రదేశ్‌లో వసూళ్ళు చాలతక్కువగా వున్నాయనీ, ఇతరిపార్టీలేవీ రక్షణనిధికి పటుపురి 10 లక్షలయినా వసూలుచేసి యివలేని అన్నారు భారతంలా కాంగ్రెసుపార్టీ ఒక్కదానివిూద ఎడిందనీ యింకుచేతకాని కాంగ్రెసు కార్యకర్తలంతా నడుంకట్టి 3½ కోట్ల రూపాయల వసూలుకు దూకుతగా పని చేయాలనీ అన్నారు. అధికారపక్షోత్సాహాన్ని కొటుపడేవన్నారు

ఆ తరవాత మున్సిపాలిటీలో జరిగిన బహిరంగసభకు శ్రీ నొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు రక్షణనిధికి కనీసం 3½ కోట్ల రూపాయలయినా జనవరి 26 లోగా వసూలుచేసి కేంద్ర రక్షణనిధికి జమకట్టాలని కోరాలనుకొన్నామని ముఖ్యమంత్రి అన్నారు ఇంతవరకు ప్రజలు ఉత్సాహంగా విరాళాలు యిస్తున్నారనీ, అయితే సామాన్య ప్రజలు కార్మికులు రైతుకూలీలు, టీస్టాల్, గుమస్తాలు బగేరా కింద రెడ్డి రామిరెడ్డిగారు రు 100 లు, మంగళగిరి నీరా హైస్కూలు విద్యార్థులు రు 860 లు, హైస్కూలు మిటీ స్కూలుఫండ్ నుంచి రు 8500 లు, శ్రీ గుర్రం వెంకటేశ్వరరావు గారు 116 లు, పెదకన్నలపూడి ఆర్ సి యమ్ స్కూలు రు 800 లు, శ్రీ చాగంటి సుబ్బారెడ్డి రు 116 లు, హుతక్కి హైస్కూలు రు 250 లు, శ్రీ సింహాద్రి వెంకటరంగారెడ్డి గారు 160 లు, శ్రీ గాదె బలరాము యూరి రు 116 లు, రెండు ఉంగరాలు, ఇంకా మరికొన్ని, విరాళాలు, బంగారు ఉంగరాలు వచ్చాయి

ఫిర్కా రక్షణసంఘం వసూలు చెయ్యటానికి నిర్ణయించిన రెండులక్షల రూపాయలను జనవరి ఆఖరుకు పూర్తిగావసూలు చేస్తామని రక్షణసంఘం తరపున అభినందనలు తెలియచేస్తున్నట్లు శ్రీ డి రమాకాంతరావుగారు తెలియచేశారు. (వి వి)

భూరివిరాళం

హైదరాబాద్, డిసెంబరు 24

రాష్ట్ర ముఖ్యమంత్రి విజ్ఞప్తిని పురస్కరించుకొని, ఆదిలాబాద్ జిల్లా విర్నల్ తాలూకా కాసుల్కుర్ గ్రామానికి చెందిన ఒక భూస్వామి శ్రీ రామారావుగారు సుమారు రు 50 వేలు ఖరీదుచేసే తన యావదాస్తిని 20 ఎకరాల 18 గుంటల మెరక భూమి - 5 ఎకరాల 80 గుంటల మాగాణి భూమి దేశరక్షణ నిధికి విరాళంగా యిచ్చారు

సినిమా ప్రదర్శన

కేంద్రల్లె, డిసెంబరు 23

కేంద్రల్లె అశోక్ మహల్ యజమానులు యీనెల 18 వ తేదీన "ఎరికర్తన" చిత్రాన్ని రెండు ఆటలు ప్రదర్శించి, తిన్నూలంగా వచ్చిన రూ 435 లను రక్షణ నిధికై కేంద్ర రక్షణ కమిటీవారికి సమర్పించారు వీరు యింతకుముందు ఖరీదు ఛాంబరు అధ్యక్షునిద్వారా ఎంపిరూ 250 లను కలుపగా మొత్తం రూ 745 రక్షణ నిధికి సమర్పించారు (వి వి)

బెలమాం యువజనుల శ్రమదానం

బెలూం, డిసెంబరు 21

శ్రీకాకుళంజిల్లా బెలూం గ్రామ యువజన సంఘం శ్రీకాకుళం తాలూకా యువజనసంఘ ప్రధాన కార్యదర్శి యం వేణుగోపాలరావుగారి ఆధ్వర్యాన యువజనసంఘం అభివృద్ధికోసం బెలూం యువజనులు వరిచేను మోపుచుకోవడానికి శ్రమదానం చేశారు. ఇందులో రక్షణనిధికి యివ్వనిరయించారు.

బంధరులో మూడులక్షలనిధి

ప్రస్తుతం బందరు మురుగునీటి పథకం సాధ్యంకాదని ముఖ్యమంత్రి ప్రకటన

అత్యవసరచట్టాల నుపయోగించే అవసరం రాకుండా చూడమని వర్తకులకు విజ్ఞప్తి

బందరు, డిసెంబరు, 25

రక్షణనిధికింద ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారికి యిక్కడ సుమారు మూడు లక్షల రూపాయల నిధి అందజేయబడింది ఇందులో స్కూలు పిల్లలనుండి ఉపాధ్యాయుల నుండి ఉద్యోగుల నుండి కూడబెట్టబడిన విధులకు చెందిన రు 2,20 500 లను జిల్లా పరిషత్తువారు యిచ్చారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మద్యనిషేధ మంత్రి శ్రీ అప్పారావు, ఆరోగ్యమంత్రి శ్రీ శివరావు సహకార, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు కలిసి రక్షణనిధి సేకరణకుగాను కృష్ణా జిల్లాలో పర్యటిస్తూ 23 వ తారీఖు బందరు వచ్చారు ఆ సందర్భంగా ముఖ్యమంత్రికి పురపాలక సంఘంవారు పౌరసన్మానం జరిపారు అందులో వారు మూడులోక్కలు కోరారు (1) బందరు నుండి ఎల్ వి పి డివిజనల్ ఆఫీసు విజయవాడకు మార్చరాదనీ, (2) బందరు మునుసిపాలిటీ ఎత్తుపెంచాలనీ (3) విద్యారణ్యసమాజానికి, (3) మొట్టమొదటి అసెంబ్లీకి కొట్టుకుపోయిన రోడ్లు మరమత్తుకు 1 లక్ష రూపాయలు గ్రాంటుగా యివ్వాలనీ కోరారు

దీనికి జవాబిస్తూ ముఖ్యమంత్రి మొదటి కోరిక విషయం కేంద్ర ప్రభుత్వ వ్యవహారం గావున వారితో సంప్రదించి మన్నాక రెండవదానికి మరుసటి ఎత్తుకునేందుకు డబ్బు లేనందున విచారణ అనవసరమనుకుంటా మన్నాను మూడవదానికి ఆంధ్రోద్యోగస్థరాల దృష్టిలో ప్రజాసేవల అవసరాలకి డబ్బులేక కొన్ని పనులు కాయిదాపడే మాదం వచ్చింది కాబట్టి ఎంతివరకు సాధ్యమో చెప్పలేమన్నారు

తరవాత కాంగ్రెసు ఆఫీసులో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ రక్షణనిధికి ఆంధ్రప్రదేశ్‌లో వసూళ్ళు చాలతక్కువగా వున్నాయనీ, ఇతరిపార్టీలేవీ రక్షణనిధికి పటుపురి 10 లక్షలయినా వసూలుచేసి యివలేనని అన్నారు భారతంలా కాంగ్రెసుపార్టీ ఒక్కదానివిూద ఎడిందనీ యింకుచేతకాని కాంగ్రెసు కార్యకర్తలంతా నడుంకట్టి 3½ కోట్ల రూపాయల వసూలుకు దూకుతగా పని చేయాలనీ అన్నారు. అధికారపక్షోత్సాహాన్ని కొటుపడేవన్నారు

తరవాత మున్సిపాలిటీలో జరిగిన బహిరంగసభకు శ్రీ నొట్టిపాటి బ్రహ్మయ్యగారు అధ్యక్షత వహించారు రక్షణనిధికి కనీసం 3½ కోట్ల రూపాయలయినా జనవరి 26 లోగా వసూలుచేసి కేంద్ర రక్షణనిధికి జమకట్టాలని కోరాలనుకొన్నామని ముఖ్యమంత్రి అన్నారు ఇంతవరకు ప్రజలు ఉత్సాహంగా విరాళాలు యిస్తున్నారనీ, అయితే సామాన్య ప్రజలు కార్మికులు రైతుకూలీలు, టీస్టాల్, గుమస్తాలు బగేరా కింద

బంటుమిల్లిలో రు 17,825 లు సమర్పణ

బందరు, డిసెంబరు 25

ముఖ్యమంత్రి సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ అప్పారావు, శ్రీ శివరామప్రసాద్, రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు 23వ తేదీ సాయంత్రం బంటుమిల్లి వచ్చారు వారి వెంట జిల్లాకలెక్టరు, ఇతర అధికారులు, జిల్లా పరిషత్తు అధ్యక్షులు పుల్లారావు బంటుమిల్లి ఎంపీటీసీ సమితి ఏర్పరచిన బహిరంగ సభకు 2000 మంది ప్రజలు వచ్చారు సమితి అధ్యక్షులు శ్రీ పమిడేశ్వరరావుగారు స్వాగతమిచ్చి సమితి తరపున రక్షణనిధికి 15774-41 లు, 99 గ్రాములు బంగారం సమర్పించారు ఇదిగాక ఇంకా ఇతర మొత్తాలు చేరి రు 17825 67 నుపై అయింది

సభకు అధ్యక్షత వహించిన శ్రీ జి బ్రహ్మయ్యగారు రామ్రాం 8½ కోట్ల రక్షణనిధికి ప్రజలంతా సహకరించడాలన్నారు

ఏటున్నింటిలోనూ విదేశాంగమం తిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ కె నెహ్రూ మన ప్రభుత్వానికి కొలంబో సమావేశం పై యిచ్చిన నివేదిక అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొనవచ్చు

శ్రీమతి లక్ష్మీమీనన్ అక్కయ్యా యాయాదేశాల్లో పర్యటించి, అక్కడ మన వాదనలను తెలియపరచినతరువాత కొంతి మార్పు వచ్చినట్లు ఇక్కడ భావించబడుతోంది

ముఖ్యంగా ఇండోనీషియా, బర్మాల వైఖరిలలో మార్పు వచ్చిందంటున్నారు.

పశ్చిమ అరబ్బు రిపబ్లిక్ తీసుకొన్న వైఖరిని ఇండోనీషియా బలపరిచిందని తెలుస్తోంది నిజానికి ఒకానొక దశలో సమావేశంలో ఇండోనీషియా ప్రతిపాదించిన పథకం భారతదేశాన్ని కొన్ని ప్రయోజనాలను ముఖ్యంగా శేషరంగంలో సాధించి పెట్టిన దంటున్నారు

బర్మాకూడా పూర్తిగా చైనా వాదనలకు బలపరచినట్లు చెప్పబడుతున్నది

మొత్తంమీద కొలంబో పథకం భారత - చైనాలమధ్య ఒక రాజీ ప్రతిపాదనగా ఎంచబడుతున్నది మిలిటరీ దుర్యత్నాలద్వారా సాధించిన భూభాగాలను గుర్తించరాదన్న భారతదేశ వైఖరికి కొలంబో పథకం అనుగుణంగా వుందా లేదా అనే విషయం త్వరలో ఢిల్లీ ఎరిగి చెందుతున్నది ఈ ప్రశ్నకు వచ్చే సమాధానంపైనే కొలంబో పథకంపై రాబోవు రోజుల్లో భారతదేశం తీసుకునే తుది వైఖరి ఆధారపడి వుండగలదని అనుకొంటున్నారు

కొలంబో పథకం మొత్తంగా కాకపోయినా దాంట్లో కొంత భాగానికి అనుకూలంగా నే వుండగలదని విశ్వసిస్తున్నారు ఢిల్లీలోని తటస్థ రాజ్యాలకు చెందిన దౌత్య ప్రతినిధులు ఈ క్రింది అంశాలను తెలుపుకున్నారు

లడక్‌లో ఏర్పడబోయే నిస్సైనిక మండలం తాత్కాలికంగా చైనా దురాక్రమణ చేసి ఆక్రమించిన భూభాగం, మరికొంత భాగం వుండగలదు లడక్‌లోని తమ ప్రస్తుత స్థానాల నుండి భారత సైనికులు ఉపసంహరించుకోవాలన్న చైనా ప్రతిపాదనను కొలంబో పథకం పూర్తిగా నిరాకరించుతున్నది అయితే లడక్‌లో సెప్టెంబరు తరువాతి తాము ఆక్రమించుకొన్న ప్రదేశాలనుండి చైనావారు వైదొలగవస్తే వచ్చినా భారతీయులనీ శాంతిని లన్నిటినీ కూడా ఉపసంహరించుకోవాలో లేదో తెలియడంలేదు

మరో విషయం చేయుంటే, చైనా వారు వదలికపిన ప్రాంతాలను భారతీయ సైన్యాలు తిరిగి ఆక్రమించుకోడానికి వీలులేదు

కొలంబో పథకంలో మన్న అంశాలు

ఢిల్లీ వర్గాల వూహాగానాలు

(విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 25

"కొలంబో తీర్మాన ఏమిటి?" అనే ప్రధానమైన ప్రశ్న నేడు ఢిల్లీ రాజకీయ వర్గాల్లో వినబడుతోంది.

ఈ ప్రశ్నకు యిచ్చే సమాధానంపైనే మనదేశం యొక్క భవిష్యత్తు పరిణామాలు చాలవరకు ఆధారపడివుంటాయి

కొలంబో సమావేశం రూపొందించిన పథకంలో ఏమున్నాయో యింకా ప్రకటించబడలేదు అందువలన కొలంబో పథకంపట్ల ఇక్కడకొంతవరకుజాగ్రత్తతో నే వ్యవహరిస్తున్నారు కొలంబో సమావేశ చర్చలను గురించి అధికార వార్తలు అనేకం పత్రికల్లో వచ్చాయి

ఏటన్నింటిలోనూ విదేశాంగమం తిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ కె నెహ్రూ మన ప్రభుత్వానికి కొలంబో సమావేశంపై యిచ్చిన నివేదిక అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొనవచ్చు

శ్రీమతి లక్ష్మీమీనన్ అక్కయ్యా యాయాదేశాల్లో పర్యటించి, అక్కడ మన వాదనలను తెలియపరచినతరువాత కొంతి మార్పు వచ్చినట్లు ఇక్కడ భావించబడుతోంది

ముఖ్యంగా ఇండోనీషియా, బర్మాల వైఖరిలలో మార్పు వచ్చిందంటున్నారు.

పశ్చిమ అరబ్బు రిపబ్లిక్ తీసుకొన్న వైఖరిని ఇండోనీషియా బలపరిచిందని తెలుస్తోంది నిజానికి ఒకానొక దశలో సమావేశంలో ఇండోనీషియా ప్రతిపాదించిన పథకం భారతదేశాన్ని కొన్ని ప్రయోజనాలను ముఖ్యంగా శేషరంగంలో సాధించి పెట్టిన దంటున్నారు

బర్మాకూడా పూర్తిగా చైనా వాదనలకు బలపరచినట్లు చెప్పబడుతున్నది

మొత్తంమీద కొలంబో పథకం భారత - చైనాలమధ్య ఒక రాజీ ప్రతిపాదనగా ఎంచబడుతున్నది మిలిటరీ దుర్యత్నాలద్వారా సాధించిన భూభాగాలను గుర్తించరాదన్న భారతదేశ వైఖరికి కొలంబో పథకం అనుగుణంగా వుందా లేదా అనే విషయం త్వరలో ఢిల్లీ ఎరిగి చెందుతున్నది ఈ ప్రశ్నకు వచ్చే సమాధానంపైనే కొలంబో పథకంపై రాబోవు రోజుల్లో భారతదేశం తీసుకునే తుది వైఖరి ఆధారపడి వుండగలదని అనుకొంటున్నారు

కొలంబో పథకం మొత్తంగా కాకపోయినా దాంట్లో కొంత భాగానికి అనుకూలంగా నే వుండగలదని విశ్వసిస్తున్నారు ఢిల్లీలోని తటస్థ రాజ్యాలకు చెందిన దౌత్య ప్రతినిధులు ఈ క్రింది అంశాలను తెలుపుకున్నారు

లడక్‌లో ఏర్పడబోయే నిస్సైనిక మండలం తాత్కాలికంగా చైనా దురాక్రమణ చేసి ఆక్రమించిన భూభాగం, మరికొంత భాగం వుండగలదు లడక్‌లోని తమ ప్రస్తుత స్థానాల నుండి భారత సైనికుల ఉపసంహరించుకోవాలన్న చైనా ప్రతిపాదనను కొలంబో పథకం పూర్తిగా నిరాకరించుతున్నది అయితే లడక్‌లో సెప్టెంబరు తరువాతి తాము ఆక్రమించుకొన్న ప్రదేశాలనుండి చైనావారు వైదొలగవస్తే వచ్చినా భారతీయులనీ శాంతిని లన్నిటినీ కూడా ఉపసంహరించుకోవాలో లేదో తెలియడంలేదు

మరో విషయం చేయుంటే, చైనా వారు వదలికపిన ప్రాంతాలను భారతీయ సైన్యాలు తిరిగి ఆక్రమించుకోడానికి వీలులేదు

కృష్ణమీనన్

(1 వ పేజీ తరువాయి)

ప్

ఆంధ్రప్రదేశ్‌లో 2½ లక్షల టన్నుల బియ్యం సేకరణకు నిర్ణయం

ముతకబియ్యం మణుగు రు.17.25 రేటున ప్రభుత్వానికిచ్చేందుకు మిల్లర్ల అంగీకారం.

హైదరాబాద్, డిసెంబరు 24

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని కోస్తా జిల్లాల నుండి కేంద్ర ప్రభుత్వం తరపున 2½ లక్షల టన్నుల ముతక బియ్యం సేకరించడానికి నిర్ణయించినట్లు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి నేడిక్కడ పత్రికావిలేకరులకు తెలియజేశారు

ప్రభుత్వం సేకరించే ఈ ముతక బియ్యానికి కొనుగోలు పన్నుతో సహా కలుపుకొని మణుగు రు 17 25లు ఉండాలని నిర్ణయించారు. అంటే 1959 లో యిచ్చిన రేటు కంటే రు 0 75 నయా పైసలు ఎక్కువన్నమాట అయితే ఇందులో సంచి ధర చేర్చలేదు.

ఈ ఆహారధాన్యాల సేకరణ మిల్లు యజమానుల ద్వారా జరుపుటకు ప్రభుత్వం నిశ్చయించింది. అందుకుగాను ఈ నెల 28, 29 తేదీలలో హైదరాబాద్‌లో మిల్లు యజమానులతో చర్చలు జరుపవలసినట్లు మంత్రి తెలియజేశారు.

భారతదేశ స్టెర్లింగ్ నిల్వలు

న్యూఢిల్లీ, డిసెంబరు 24

భారతదేశ స్టెర్లింగ్ నిల్వలు ఇప్పుడు 97 కోట్ల 8 వేల లక్షలున్నాయి 8 వ సంవత్సరం డిసెంబరులో రు 182 కోట్ల 32 లక్షలున్నాయి భారతదేశ విదేశ వర్తకంలో 1961 62 లో వచ్చిన లోటు రు 409 కోట్లనీ, 1960-61 లో ఈ లోటు రు 480 కోట్లకంటే ఉండేదనీ అధికారులు తెలియజేసిన సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.

'ఆయుధాల ఉత్పత్తి కొనసాగుతుంది'

విదేశాలపై నిరవధికంగా మనదేశం ఆధారపడదని శ్రీ రఘురామయ్య ప్రకటన

కలకత్తా, డిసెంబరు 24

ఇతరదేశాలు దురాక్రమణ ప్రమాదం నుండి ఆత్మరక్షణ చేసుకోడానికి తగినంత మేరకు ఆయుధ పరికరాలను తయారు చేసుకొనేదాకా భారతదేశం ఆయుధ పరికరాల ఉత్పత్తి కొనసాగించుతుందని రక్షణ ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కె రఘురామయ్య నిన్న సాయంత్రం ఇక్కడ ప్రకటించారు

ఇషాపూర్‌లో లోహ, ఉక్కు పరికరాల ఫ్యాక్టరీ, రైఫిళ్ళు తయారుచేసే ఫ్యాక్టరీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ, చైనా ఏకపక్షంగా చేసిన యుద్ధవిరమణ దృష్ట్యా ఆయుధ పరికరాల ఉత్పత్తి కార్యక్రమం కుంటుపడనీయరాదని హెచ్చరించారు.

సరిహద్దులలో ఆయుధ సామగ్రి సహాయం చేసినందుకు ఆయన అమెరికా, బ్రిటన్, తదితర మిత్రదేశాలకు కృతజ్ఞతలు తెలుపుతూ, భారతదేశం విదేశాల సహాయంపైనే నిరవధికంగా ఆధారపడటం జరగదని ఆయన అన్నారు

ఆయుధ పరికరాల కర్మాగారాల్లో ఉత్పత్తి పెంచుదలకు, ప్రత్యేకించి ఆటోమేటిక్ రైఫిళ్ళ ఉత్పత్తికి ఆయన తన సంతృప్తి ప్రకటించారు

రక్షణ ఉత్పత్తిశాఖ కార్యదర్శి శ్రీ బి నంజప్ప కలిసి ఆయన ఈ ఫ్యాక్టరీని సందర్శించారు ఆయుధ పరికరాల కర్మాగారాల డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్ జీవన్‌జీ, కాశీపూర్, ఇషాపూర్ ఫ్యాక్టరీల అధికారులతో ఆయన ఆయుధోత్పత్తి పెంపుదల, సమీప ఆయుధాల ఉత్పత్తి మున్నగు విషయాలపై చర్చించారు

యెమెన్ విప్లవంలో ఐక్యఅరబ్ యోధుల మరణం

కైరో, డిసెంబరు 24

యెమెన్‌లో ఇటీవల జరిగిన విప్లవానికి అండగానిలిచి పోరాడిన ఐక్యఅరబ్ రిపబ్లిక్ సైనికులలో 186 మంది చనిపోయారని వాజర్ రేడియో రేడియో ప్రసంగంలో తెలిపారు చనిపోయిన వారిలో 21 మంది సైనికాధికారులని అన్నారు

మందులకు బదులు యుద్ధ ఖైదీలు

అమెరికాతో క్యూబా ఏర్పాటు

మియామీ, డిసెంబరు 24

అమెరికానుండి మందులూ, ఆహార పదార్థాలూ పుచ్చుకొని వాటి బదులు, లోగడ క్యూబాపై దాడి సందర్భంలో యుద్ధఖైదీలుగా పట్టుబడిన 1113 మందిని వదిలిపెట్టడానికి, క్యూబా ప్రభుత్వం అమెరికాతో ఒక ఏర్పాటు చేసుకుంది

ఆ ఏర్పాటుప్రకారం మొదటి వాయిదాగా అయిదువేల్ల క్యూ ఎ లక్షల డాలరు విలువచేసే మందులు, ఆహార పదార్థాలతో మొదటి అమెరికా నౌక క్యూబా చేరింది

క్యూబాలో యుద్ధ ఖైదీలుగావున్న 1,118 మందికి విచారణలో 421 మందిని విడుదలచేసి, అమెరికాకు పంపుతున్నారు

ట్యునీషియాలో తిరుగుబాటు?

30 మంది అరెస్టు

ట్యూనిస్, డిసెంబరు 24

ట్యునీషియా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటుకు సంబంధించి 60 మందిని ఇక్కడ అరెస్టుచేశారు. అయితే వివరాలను చెప్పడానికి అధికారులు నిరాకరించారు. ఈ అరెస్టులు వారాంతంలో జరిగాయనీ ముఖ్యులెవ్వరూ ఇందులో లేరనీ తెలుస్తోంది.

డిసెంబరు 27 న భారత-పాక్ చర్చలు

కరాచీనుండి భారత హైకమిషనర్ శ్రీ పార్థసారథి రావల్పిండి రాక

రావల్పిండి, డిసెంబరు 24

భారత - పాకిస్తాన్ దేశాలమధ్య మంత్రుల స్థాయిలో జరుగుదలచిన సంభాషణలు లోగడ అనుకున్నట్టు డిసెంబరు 26 న కాక 27 న ప్రారంభమవుతాయని నేడిక్కడ అధికారికంగా ప్రకటించారు పాకిస్తాన్‌లోని భారత హైకమిషనర్ శ్రీ జి పార్థసారథి ఈ సంభాషణలలో పాల్గొనే నిమిత్తం కరాచీనుండి నేడు రావల్పిండి వచ్చారు. ఈ లోగా వారు పాక్ మంత్రులతో సంభాషణలు జరుపుతారు

భారత ప్రతినిధివర్గానికి శ్రీస్వర్ణ సింగ్ నాయకత్వం వహించుతారు విదేశ భారత ప్రతినిధులు డిసెంబరు 26న ప్రత్యేక విమానంపై న్యూఢిల్లీ నుండి ఇక్కడకు వస్తారు. అదే రోజున శ్రీ స్వర్ణసింగ్, అయూబ్ ఖాన్‌తో సంభాషిస్తారు

పాక్ పరిశీలనలుంత్రి శ్రీ భుట్టో పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు శ్రీ భుట్టో పాక్ విదేశాంగ శాఖ ఉద్యోగులతో తాను అరబ్బుదేశాల కలసిన వైఖరినుంచి చర్చిస్తున్నారు.

శ్రీమతి సిరిమావో 27 వ తేదీన పెకింగ్ ప్రయాణం

ఇండోనీషియా విదేశాంగ మంత్రి సుబాంద్రియో కూడా

కొలంబో, డిసెంబరు 24

సిలోన్ ప్రధాని శ్రీమతి సిరిమావో ఈ నెల 27 వ తేదీన పెకింగ్ వెళతారు. పెకింగ్ సంభాషణల్లో ఇండోనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో కూడా ఆమెతో పాటు వుంటారు ఆమె జనవరి 5 వ తేదీన ఢిల్లీ రావచ్చు. ఢిల్లీ సంభాషణల్లో ఆఫ్రో ఆసియా అమెతో పాటు వుంటారు.

'నెహ్రూ న్యాయమార్గం ఏదైనా సూచిస్తే ఆలోచిస్తాం'

కాశ్మీర్ సమస్యపై ఆయూబ్ జవాబు

ఢాకా, డిసెంబరు 24

రావల్పిండిలో ఈ నెల 27 వ తేదీన జరిగే భారత - పాకిస్తాన్ మంత్రివర్గ సంభాషణలు ఒక పరీక్షలాంటి, ఈ ఉపఖండ భవిష్యత్ పరిరక్షణ రెండుదేశాల సత్సంబంధాలమీద ఆధారపడివుందని పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ ఖాన్ నేడిక్కడ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

అవతలిపక్షం రెచ్చగొట్టే ప్రకటనలు చేసినప్పటికీ, తాను తన అభిప్రాయాలను వెలిబుచ్చకుండా ఉంటున్నానని ఆయన అన్నారు.

భారత - చైనాల మధ్య ఘర్షణ జరుగుతున్న సమయంలో కాశ్మీర్‌లో జనవాక్య సేకరణ అనేది చాలా హానికలిగిస్తుందని ప్రధాని నెహ్రూ చెబుతుండగా పాకిస్తాన్ భారతదేశంతో ఎందుకు సంభాషణలు జరపాలన్నది ఒక విలేకరి ప్రశ్న

ఆయూబ్ ఇలా సమాధానం చెప్పారు: "సంభాషణలు ఎలా కొనసాగుతాయో మనం చూడాలి. వారి భయాలు నిరాధారమైనవని మనం నిరూపించాలి కాశ్మీరు సమస్యను పరిష్కరించటంలో ఏవిధమైన చిక్కులుంటే, ఎటువంటి దుష్ఫలితాలు సంభవించకుండా పరిష్కరించడానికి వ్యాయపూరిత మార్గాలున్నాయి అనే, ఈ సమస్యను పరిష్కరించడానికి భారతదేశం ఎంతవరకు సిద్ధంగా ఉందో మాకు తెలియదు"

"ప్రజల అభిప్రాయాన్ని నిర్ణయించేది జనవాక్య సేకరణ అదే కాశ్మీరు సమస్య అందుకు భద్రతాసమితి కూడా ఎన్నుకుంటింది కనుక నెహ్రూ ఇచ్చిన న్యాయపూరిత పరిష్కార విధానాన్ని మా చిత్తశుద్ధి మేము దాని ఆలోచించేందుకు సిద్ధపడతాం" అని పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్ చెప్పారు

నెహ్రూ సూచించిన సమాధానాలు ఏవి అన్నదానికి ఆయన ఇలా అన్నారు "ఆ సూచన బహుశా శ్రీ నెహ్రూ చేసాడనుకోను ఎందుచేతనంటే పాకిస్తాన్ ఏర్పడటానికి ఆయన చేసిన తిక్కన బాధ్యుడు కాదు"

పాక్ పత్రిక ఆరోపణ

భారత అమెరికా, బ్రిటన్లు కలిసి తమపై కుట్ర చేస్తున్నాయట

కరాచి, డిసెంబరు 23

భారత, అమెరికా, బ్రిటన్ దేశాలు కూడా ఏకమయి పాకిస్తాన్ ఉనికికే వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయని ప్రముఖ పాకిస్తాన్ పత్రిక "డాన్" పేరు ఆరోపించింది.

భారత, పాకిస్తాన్ దేశాలు రెండూ స్వతంత్ర దేశాలుగా ఉంటూ ఒకే సమాఖ్యగా ఏర్పడడం తన అంతిమ లక్ష్యమని, భారత ప్రధాని నెహ్రూ ఒక ప్రసంగంలో అన్నట్టుగా పేర్కొనడం వారపై వ్యాఖ్యానిస్తూ 'డాన్' పత్రిక యీ ఆరోపణ చేసింది

అగ్రరాజ్యాలకు పోప్ హితవు

శాంతియుత పరిశోధనల్లో సహకరించుకోవాలని

వాటికన్, డిసెంబరు 23

విశ్వశాంతి రక్షణకోసం, శాంతియుత పరిశోధనల్లోనూ, ఇతర రంగాలలోనూ పరస్పరం సహకరించుకోవలసిందిగా, క్రిస్మస్ సందర్భంలో, ప్రపంచ రోమన్ కేథలిక్ సంఘపు అధ్యక్షుడు పోప్ పాల్ అగ్రరాజ్యాలకు హితవు చెప్పారు

ఈరోజు అందరూ కోరుకుంటున్నదీ, ప్రార్థిస్తున్నది శాంతికోసమూ విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసమే అని వారన్నారు. శాంతికీ, స్వేచ్ఛా స్వాతంత్ర్యానికీ దోహదం కార్యక్రమాలన్నా

మన సైనిక సామగ్రిని అప్పగించడానికి చైనా సంసిద్ధత

వాలాంగ్ ప్రాంతానికి పౌరబృందాలు వెళ్లినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 24

మన సైనిక, తదితర సామగ్రిని తమకు అప్పగించడానికి చైనా సైన్యాధికారులు వాంగ్ చేసినందున రెండు పౌరబృందాలు గతవారం వాలాంగ్‌కు, దిరాంగ్ జాంగ్‌కు వెళ్ళినట్లు భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడు తెలియజేశారు

అయితే ఇంతవరకు వీరిద్దరినుండి ఎట్టి సమాచారం అందలేదని ఈ ప్రతినిధి తెలియజేశారు

దుంబిలోయ ప్రాంతంలో చైనా సైన్యాలను సమీపించుతున్నట్లు వచ్చిన వార్తలు భారత సైన్యాధికారులకు తెలుసునని, ఈ విషయంలో ఇంతకంటే ఎక్కువ వివరాలను వెలడించడం సాధ్యంకాదని ఈ ప్రతినిధి తెలియజేశారు

ఈశాన్యసరిహద్దు ప్రాంతంలో సి దిరాంగ్ జాంగ్ నుండి, వాలాంగ్ నుండి చైనా సైన్యాలను ఉపసంహరించిన వార్తలను తానింకా ధృవపరచలేదని ఈ ప్రతినిధి తెలియజేశారు

అమెరికాలో 81 వేల రేవు కార్మికులసమ్మె

న్యూయార్క్, డిసెంబరు 23

అమెరికాలో నేడు 81 వేల మంది ఓడరేవు కార్మికులు సమ్మె ప్రారంభించడంతో అట్లాంటిక్ తీరంలోను, మెక్సికో సింగ్ శాఖలోనున్న ఓడరేవులు పనిఅంతా స్తంభించిపోయింది.

ఇంటర్నేషనల్ లాంగ్‌షోర్‌మెన్స్ ఎసోసియేషన్‌కు న్యూయార్క్ ఓడల యజమానుల సంఘానికి తన్న జరిగిన సంభాషణలు విఫలమయ్యాయి ఈ సమ్మె మందు 60 శాతంమంది కార్మికులు ఎట్టి ప్రత్యక్షచర్య జరుపకపోయినా కూడా యజమానులు ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరిపించారు

చివరిని మనం లో అధ్యక్షుడు కెన్నెడీ, కార్మిక మంత్రి రిడ్జ్, న్యూయార్క్ మేయరు రాబర్ట్ వాగ్నర్ మొదలైనవారు గనుక కాకి యత్నాలు కూడా ఫలించలేదు.

తేలుకార్మికులపై పరిభారాన్ని పెంచడానికి 20 మందికిబట్టలను 17 మందికితగ్గించడానికి యజమానులు ప్రతిపాదించిన ఫలితంగా ఈ సమ్మె ప్రారంభమైంది. తమ పనిపరంగా తగిలిందనలను తమపై పని భారం హెచ్చడమేకాక, అనేకమంది నిరుద్యోగులుకూడా సంభవించుతుందనుక తాము అంగీకరించదలచుకోలేదని కార్మికులు నిరాకరించారు.

రు. 10 కోట్ల మేరకు దిగుమతుల తగ్గింపు

అక్టోబరు - మార్చి మధ్యకాలంలో దిగుమతుల విధానం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 24

అక్టోబరు-మార్చి నెలలమధ్య దిగుమతుల విధానాన్ని నేడు ప్రభుత్వం ప్రకటించింది ఇదివరకు నుండి దిగుమతి దారులుగా వున్నవారికి అనేక వస్తువుల దిగుమతి అవకాశాన్ని ప్రభుత్వం రద్దు చేసింది ఈ విధంగా దిగుమతులు తగ్గింపుచు కి నుండి 10 కోట్లవరకు వుంటుంది

విదేశీమారకపు దిగుమతి పూర్తిగా నిషేధించబడింది.

పాత దిగుమతిదార్లు ఈ దిగుమతి వస్తువులు దిగుమతి చేసుకోలేరని ప్రభుత్వం నిషేధించింది ఫెర్రో మాంగనీస్, ఇనుము, ఉక్కు, వాల్యులు, స్ట్రెయిన్స్, హార్డ్‌వేర్స్ అందలి విడిభాగాలు, మెకానికల్ స్పూల్స్, పోర్టు యునుము పైపులు, ఫిట్టింగులు, రివెట్లు, ఇనుము - ఉక్కు స్క్రూలు

పాత దిగుమతి దార్లకు అనుబంధ లైసెన్సుల ద్వారా ఇచ్చే అవకాశాలను కూడా తగ్గించారు మందులు, పుస్తకాలు, ఎక్స్ రే ఫిల్ములు, రబ్బరు సంతానసాధనాలు, తోలు, నికోటిన్ మోటారు విడిభాగాలు, ప్రింటింగ్, లిథోగ్రాఫ్ సామాగ్రి మొదలైన వాటి దిగుమతులలో కోత పెడతారు

దిగుమతుల కోతలో సుమారు 5 కోట్లు పాత దిగుమతిదారులవి, సుమారు మూడునుండి 5 కోట్ల వరకు వినియోగదారులమీద పడుతుందని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు

ముడి ప్రత్తి, ముడి పీల్చ్, దారాలు, యంత్రపరికరాలు, బాల్ బేరింగులు, రోలర్ బేరింగులు, కాస్టిక్ సోడా, ప్రేలుడు పదార్థాలు వీటి దిగుమతులలో వినియోగదారులకు సంబంధించినంతవరకు ఎటువంటి కోత వుండదు

కార్లతయారీలో కావలసిన విడిభాగాలు, సైకిళ్ళ విడిభాగాల దిగుమతులలో 80 వంతులు కోత ఉంటుంది

వినియోగదారుల సహకార సంఘాలకు యిచ్చే అనుబంధ లైసెన్సులక్రింద దిగుమతులలో నూటికి 50 వంతులు కోత పెడతారు

న్యూస్ ప్రింటు దిగుమతిలో ఎట్టికోత లేదు

టిన్‌ప్లాట్, టిన్‌స్క్రాప్, బాల్ బేరింగులు, రోలర్ బేరింగులు, అందలి భాగాలను ప్రభుత్వ వ్యాపార సంస్థ ద్వారానే దిగుమతి చేయడానికి నిశ్చయించారు

పాత దిగుమతిదార్లకు మందులు, ఔషధాల దిగుమతిలో కోత పెట్టినప్పటికీ ధరలు పెరగకుండా అరికట్టడానికి అవసరమైన మేరకు మందుల సరఫరా ఉంటుందని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు

రెండు నెలల క్రితమే అంటే అక్టోబరులోనే దిగుమతి విధానం ప్రకటించి ఉండవలసింది ఇన్నాళ్ళు దేశ రక్షణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ దిగుమతి విధానాన్ని రూపొందించారు.

దిగుమతులలో ఇంతకోత పెట్టినప్పటికీ 1962 మొదటి తొమ్మిది నెలల్లోను సాధించవలసివున్న కనీస తాత్కాలిక పారిశ్రామిక కోత్పత్తి అభివృద్ధికి కొనసాగించడానికి తగు ఏర్పాట్లు జరిగినట్లు అధికార ప్రతినిధి తెలియజేశారు.

భారతదేశం ప్రతిసంవత్సరం రు లక్షల నుండి రు 20 లక్షలవరకు విదేశీ కొత్త కొండవరకు 5000 రూపాయలను సమర్పించారు. ఈ నిధిని ప్రధానమంత్రి నెహ్రూకి అందజేసారు. ఇంతకుముందు 5000 రూపాయలను సమర్పించారు

బంగారం నిల్వలను బైటకుతెచ్చేసాధనం

బలీయమైన ప్రజాభిప్రాయం ఒక్కటేనని మద్రాసులో శ్రీ కృష్ణమీనన్ హెచ్చరిక

మద్రాసు, డిసెంబరు 24

దేశంలోని బంగారం నిల్వలను బలమైన ప్రజాభిప్రాయం మాత్రమే బయటికి లాగలదని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ నేడిక్కడ దక్షిణభారత చిత్రకారుల యిత్తల సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో చెప్పారు

శ్రీ మీనన్ ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ బంగారం బాండ్లకు ప్రభుత్వం హామీ ఉండాలన్నారు అందులో పన్ను విలువకు గరిగి బంగారం రూపంలో ఇవ్వాలడుంటే, అక్రమ పద్ధతుల్ని ఉపయోగించకుండా సాగించేయవచ్చు మాటే బాండ్లకోసం ఇచ్చే బంగారం ఎక్కడిదన్న ప్రశ్న అడగకుండా వుంటాయని చెప్పడంలో ప్రభుత్వం ఇదివరకే చాలామూలం చెప్పింది

దేశానికి ప్రభుత్వం బంగారం మంతా జాతీయం చేయాలి అప్పుడు ఎవరూ అమ్మడానికి వీలుపడదు బంగారం విదేశాల్లో మరణిక పరపతిని, కొనుగోలుశక్తి భద్రపరుచుంది

"విశ్వప్రయత్నంచేసున్నా, ఇంకా, దాచిపెట్టిన బంగారం బయటకు రావడం లేదు బలమైన ప్రజాభిప్రాయం మాత్రమే దాన్ని బయటికి లాక్కురాగలదు" అన్నారు శ్రీ కృష్ణమీనన్

అమెరికాలో క్రిస్మస్ చావులు

ఇప్పటికి 367

చికాగో, డిసెంబరు 24

అమెరికా తీసిన విధానానికి మద్దుతుగా ప్రతిసంవత్సరం 102 గంటల కాలంలో క్రిస్మస్ వేడుకలు జరుపుతుండగా చనిపోయే అమెరికన్‌ల సంఖ్య 650 నుండి 700 వరకు ఉంటుంది

క్రిస్మస్ పుణ్యదినాలు ఇంకా ఎనిమిదిరోజులుండగానే ఈ 102 గంటలలో మొదటి రెండు గంటలలోనే 367 మంది కారు ప్రమాదాలవల్ల ఇప్పటివరకు తెలిసింది ఇందులో 290 మంది వారు తెలియని వేగంతో కార్లనడుపుతూ రోడ్డుప్రమాదాలకు గురైనవి మరణించినవారట

జాతీయ రక్షణసమితి అంచనాప్రకారం క్రిస్మస్ ఎండుకు రోడ్డుప్రమాదాల్లో మరణించేవారి 650 నుండి 700 వరకు ఉంటారట

గన్నవరం సమితిలో రు 4600 లు రక్షణనిధి

డాక్టర్ సి. యల్. రాయుడుగారిచే వెయ్యిన్నూట పదహార్లు విరాళం

గన్నవరం, డిసెంబరు 24

గన్నవరం పంచాయతీ సమితికి చెందిన వివిధ గ్రామాల్లో జాతీ రక్షణ నిధికి వసూలైన 4100 లూ, రెండు బంగారు గాజులూ, రెండు బంగారు ఉంగరాలూ సమితి అధ్యక్షులు డాక్టర్ సి యల్ రాయుడుగారు నేడిక్కడ ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ యం ఆర్ అప్పారావుగారికి సమర్పించారు డాక్టర్ సి యల్ రాయుడుగారు రక్షణనిధికి రు 1116 లు ఇచ్చారు

టిక్కు కార్డు పేరిట పోప్‌లాన్, కేవలం అగ్రరాజ్యాలకు హితవు చెప్పారు ఈరోజు అందరూ కోరుకుంటున్నదీ, ప్రార్థిస్తున్నది శాంతికోసమూ విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసమే అని వారన్నారు. శాంతికీ, స్వేచ్ఛా స్వాతంత్ర్యానికీ దోహదం కార్యక్రమాలన్నా

సీటో విదేశాంగ మంత్రుల సమావేశం

వాయిదా

బాంకాక్, డిసెంబరు 4

మనిలాలో ఎమర్జెన్సీ సమావేశం కావలసివున్న ఆగ్నేయాసియా కూటమి దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం వాయిదా పడిందని థాయిలాండ్ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు ప్రకటించారు మలయా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ కోరికపై ఇలా వాయిదా పడ్డట్టు తెలుస్తోంది

టానికి ప్రయత్నించాలనీ చెప్పారు

కూరుకి తన అన్నపూర్ణ వందన సమర్పణతో సభ ముగిసింది

తర్వాత భరతనాట్యం, లలిత సంగీతం, భరతనాట్యంవంటి కార్యక్రమాలు జరిగాయి సభకు ఎటువంటి శ్రీమతి చాలామంది హాజరయ్యారు. (వి వి.)

అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిమలాప్రసాద్ చలిహా ఇతర రాష్ట్రాల్లోనూ, అస్సాం శాఖకు రిజర్వేషన్లుండాలని, శ్రీ కృష్ణ సంవత్సరంలో, ప్రపంచ రోమన్ కేథలిక్ సంఘపు అధ్యక్షుడు పోప్ పాల్ ఇలా వాయిదా ఎడ్డు తెలుస్తోంది

బావులక్రింద సాగుకు ఇంకా ఎక్కువ అప్పులు

మంజూరు చేసే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నదని రాష్ట్ర వ్యవసాయమంత్రి వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 24

బావులకు సబ్సిడీ యివ్వే పథకం అమలవుతున్నదానికంటే బాగా జనప్రదమైందని, 75% బావుల క్రింద సాగూ మొత్తం మీద ఎంత రాబడి బాగా వున్నదని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి నేటి ఉదయం ఇక్కడ విలేకరులతో చెప్పారు

—బావులు తవ్వుకోడానికి, పూడికట్లు కొనుగోలు చేసుకోడానికి వీలుగా వ్యవసాయదారులకు అప్పులు యింకా ఎక్కువగా యివ్వే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని ఆయన చెప్పడం జరిగింది.

ఇంకా ఇలా అన్నారు:

"ప్రస్తుతం బావుల సబ్సిడీ స్కీముక్రింద ప్రభుత్వం ఒక్కొక్క బావికి రు 750 లు అప్పుగా యిస్తోంది సగటులెక్కలో బావి నిర్మాణం పూర్తయి పనిచేయడం ప్రారంభిస్తే రైతు తాను తీసుకున్న అప్పు తిరిగి చెల్లించాల్సిన అవసరం వుండదు. అలా సబ్సిడీ అనుకున్నదంతబడుతుంది పైగా బావినిర్మాణం పూర్తికాకపోయినట్లయితే రైతు ఆ అప్పును చెల్లించాల్సి వుంటుంది ప్రభుత్వం దీన్ని రెండుసార్లు నుంచి మూడువేల రూపాయలకు పెంచాలని, తిరిగిచెల్లించే పనిలేకుండా ఈ మొత్తంలో రు 750 లు సబ్సిడీగా యివ్వాలనీ ఆలోచిస్తున్నది మిగతా సొమ్మును 10 లేక 15 వాయిదాలలో చెల్లించాలి అయితే బావినిర్మాణం యిప్పటిలాగా సక్రమంగా పూర్తి కావాలి' అన్నారు వ్యవసాయమంత్రి

రైతులకిచ్చే ఈ అప్పులు ఎక్కువ చేయటంలో మరొక ఉద్దేశం, వ్యవసాయాన్ని పంపుసెట్లను కొనుక్కోడానికి వీలుకలిగించడం కూడా అని ఆయన అన్నారు

ఈ ప్రతిపాదన ప్రస్తుతం పరిశీలనలో ఉన్నదనీ, ప్రభుత్వం ఈ విషయంలో అనుకూలమైన నిర్ణయం త్వరలోనే పత్రికలో వచ్చే అర్థికసంవత్సరం నుంచీ ఈ సదుపాయం కలిగించబడుతుందనీ ఆయన తెలియజేశారు.

గత సంవత్సరం 9600 బావులకు సబ్సిడీ యివ్వబడిందనీ, వీటిలో ఎక్కువ భాగం పూర్తిచేయబడాయనీ, మరికొన్ని పూర్తికావస్తున్నాయనీ ఆయన చెప్పారు

రాష్ట్రంలో మొత్తం 116 బోర్డులు జప్తులున్నాయనీ, సముద్ర తీర ప్రాంతమైన విశాఖజిల్లా రైతులకు ఇసుక తోడిపోసేయడానికి రెండు, మూడు బోర్డులు పనయి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ శ్రీ బలరామిరెడ్డి చెప్పారు

కమ్మలలో వ్యవసాయ ఇంజనీరింగ్ వర్క్‌షాప్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు

స్త్రీకి సమాజంలో సరైన స్థానం ఇవ్వాలి

విజయవాడ ప్రభుత్వ కళాశాల రజతోత్సవం: స్త్రీల దినోత్సవప్రసంగాలు

విజయవాడ, డిసెంబరు 24

స్త్రీకి సమాజంలో సరియైనస్థానం యివ్వకపోతే ఆ సమాజం రాణించదనీ, స్త్రీని మభ్యపెట్టగా మూడటం మానివేయాలనీ, రాష్ట్ర దేవదాయధర్మాదాయశాఖా మంత్రి శ్రీమతి టి యస్ సదాలక్ష్మి నేటి సాయంత్రం ఇక్కడ ప్రభుత్వ కళాశాల రజతోత్సవాల సందర్భంగా జరిగిన స్త్రీ దినోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి విశ్వనాథ్ అతిథులకు, సభికులకు స్వాగతం చెప్పారు

శ్రీమతి సదాలక్ష్మి ప్రసంగిస్తూ, స్త్రీ మాతృదేవతనీ, అబల కాదనీ, చెప్పారు

చేతికాలం నుండి స్త్రీకి ఓర్పు ఎక్కువ అని చెబుతూ స్త్రీలు ప్రశంసిస్తున్నారనీ, యిది పురుషులు సోమరులు కావటానికి తోడ్పడిందనీ చెప్పారు

విద్యార్థులలో క్రమశిక్షణ లేకపోవటం తన తల్లినుండి నేర్చుకున్నదనీ, తల్లి, పిల్లలకు ప్రమాణాన్ని ఏర్పరుచుకుంటుందనీ ఆమె అన్నారు కాలాన్ని వ్యర్థపరచకుండా, పద్దెనిమిదో గంట చేసుకోవాలనీ, కళాశాలలో చదువుతో పాటు కళలే కాక బాలికలకు ధైర్యం కలిగించాలనీ, తద్వారా తమ జీవితంలో యిది ఎంతో ఉపయోగిస్తుందనీ చెప్పారు

భారతదేశం స్వతంత్రం సంపాదించుకోవటానికి చేసిన త్యాగాలను వివరించి, నేడు దేశానికి దురాక్రమణ ద్వారా దేశ స్వాతంత్ర్యానికి ప్రమాదం వచ్చిందనీ, మిత్రదేశంగా ఉంటూ చైనా మన దేశపు పోటుపొడిచిందనీ, దేశ క్షేమానికి అందరూ పూనుకోవాలనీ, స్త్రీలు దేశరక్షణలో తమ పాత్రను నిర్వహించాలనీ, పాటుపడి చేయాలనీ, రక్షణనిధికి బంగారాన్ని విరివిగా యివ్వాలనీ విశదపరిచేశారు

అంతకుముందు కాపామండలి పట్టురాలు శ్రీమతి వల్లభనేని మనకుమారి ప్రసంగిస్తూ, సమాజంలో స్త్రీ కార్యత ఎంతో ఉందనీ, ఆదర్శవంతంగా పనుచుకోవాలని చెప్పారు

కేరళ ఉత్తీర్ణులకు పట్టం మాత్రం కాలనీనీ, ప్రతిభావంతులుగా ఉత్తీర్ణులు కావలసినదనీ, ప్రతిభావంతులుగా ఉత్తీర్ణులు కావటం మాత్రం కాలనీనీ, ఎమ్మెల్యే శ్రీ కొత్తపల్లి సుబ్బరాయుడు ప్రసంగిస్తూ, ఎమ్మెల్యేలలో శ్రీ కొత్యత లను గురించి వివరించారు శ్రీలు తమ విద్యల్ని ప్రకటించుకోవాలనీ, దేశాన్ని నడిపించటంలో తోడ్పడాలనీ ఆయన అన్నారు

మున్సిపల్ కౌన్సిలర్ శ్రీమతి ఆర్ మనోహరం ప్రసంగిస్తూ, ఎప్పుడు అత్యధికంగా పరిషత్తులలో దేశరక్షణకు స్త్రీలు చేసినట్టుగా పనులను వివరించారు

పశ్చిమ కృష్ణా విద్యాశాఖాధికారిణి శ్రీమతి కె సి ఎలిజా మాట్లాడుతూ, ప్రసంగిస్తూ, స్త్రీలు, పురుషులతో పాటు సమాజంలో అన్నిఉద్యోగాలూ చేయగలరని చెప్పారు

మొదట్లో బాలబాలికలకు వేరువేరు పాఠశాలలు ఉండేవనీ, అలాంటి అవసరం లేదని తరువాత తీసివేశారనీ, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల వరకు సహ విద్యనిచ్చే కాలమే కాకుండా, ఉన్నత పాఠశాలలలో కూడా సహ విద్యనందించనీ, ఇందువల్ల క్రమశిక్షణలోపం కనబడుతోందా, పోనీ డి దుష్ఫలితం కుంటున్నారా తెలియజేయాలనీ స్త్రీలకు ప్రత్యేక కళాశాలలుంటే స్వేచ్ఛా వాతావరణంలో అభివృద్ధి కలగటానికి వీలు ఉంటుందనీ, అయినప్పటికీ సహ విద్య వలన నష్టంలేదనీ చెప్పారు

ఈ నాడు స్త్రీలకూ పురుషుల దృక్పథంలో మార్పు వచ్చిందనీ, తమ భార్యలను ఉద్యోగాలకు పంపేందుకు సంకోచిస్తున్నారనీ, అయితే ఉద్యోగంలో సరిమే ఇదుపుకోవడనీ, తమ బిడ్డల అభివృద్ధికి దోహదపడుతుందనీ చెప్పారు

మాంటిస్సోరీ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వి కోటేశ్వరమ్మ ప్రసంగిస్తూ కళాశాలలలో చదువుకునే విద్యార్థులు తమ తమ్ముళ్ళకూ చెల్లెళ్ళకూ జాగ్రత్తగా పరిచర్యలు ఉంటాయనీ, వీరి చదువుకు ఎక్కువగా పెద్దవారిని బట్టి ఉంటుందన

రేడియో

గురువారం డిసెంబరు 27
శ 1884, పుష్య 6

విజయవాడ

857 1 మీ (840 కిలోసై)

ఉదయం 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార తరంగిణి 6-45 భక్తి రంజని రామదాస్ 7-0 కీర్తనలు తెలుగు 7-15 శుభోదయం 7-20 సంగీత శిక్షణ, 7 30 టి కె రంగాచారి, 8 0 ఆం వా 8-15 హిం వా, 8-30 వేణువు 9 0 ఆంగ్లము, 9-05 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11-30 రామ్గోపాల్ 11-40 మాధ మిక పాఠశాలలకు 12 10 గా సుధ, 12-30 కార్మికులకు, 1-00 వేణువు 1 30 లలిత సంగీతం 1-50 తె వా, 2-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు, 6 05 ప్రాం వా 6-20 గ్రామస్థులకు 7-0 తె వా 7-15 గ్రామస్థులకు 7-30 సంగీతోత్సవం (మ రి 8-30 ఆంగ్లమున (శ్రీ రి), 8 40 విరామ సంగీతం, 8 55 ఆంగ్లము 9-0 ఆం వా; 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 మధురాలిన సాహిత్య కార్యక్రమం, 10-35 వాతావరణసూచన, సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం : 6-30 సు ప్రభాత్ (వి రి), 6-35 కార్యక్రమవివరణ, 6-45 భక్తి రంజని (వి రి), 7-0 తె వా, 7-15 శుభోదయం 7-20 సంగీత శిక్షణ 7-30 సంగీత పరియ కార్యక్రమం 7 4 భక్తిసంగీత్ 8-0 ఆం వా 8-15 హిం వా, 8-30 విజయవాడ కథలు 9-0 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 11 40 మాధ్యమిక పాఠశాలలకు (వి రి) 12 10 మాధ మిక పాఠశాలలకు [ఉర్దూ], 12 30 కార్మికులకు 1 00 లలిత్ సంగీత్; 1-45 విరామ సంగీతం; 1-50 తె. వా; 2-0 హి బి. కథలు 2-10 ఉ వా 2-20 హి బి. కథలు, 2-30 ప్రసార సమాప్తి

సాయంత్రం 6-0 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమం 7-0 తె వా 7-15 మరాఠీ కోలటకు 7 30 హి బి కథలు, 8 30 రేడియో న్యూస్ రీల్ (ఆంగ్లం, తి రి), 8-40 విరామ సంగీతం, 8 45 తెల్గా 8-55 ఆంగ్లము (శ్రీ రి, 9-0 ఆం వా 9-15 ఉ వా 9-30 సాహిత్య కార్యక్రమం (మ రి) 10-40 హి బి. కథలు 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

39 42 మీ (8555 కిలోసై)

ఉదయం 6-30 హి ఎ కథలు 7-45 ప్రసార సమాప్తి

49 02 మీ (6120 కిలోసై)

8-0 హి ఎ కథలు, 9 00 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం 11-40 హి ఎ కథలు 12 10 వయోలిన్, 12-30 హైదరాబాద్ ఎ కథలు 1-0 బి. లక్ష్మి; 1-30 హి ఎ కథలు, 2-00 వాతావరణ సూచన, బి లక్ష్మి 2-30 ప్రసార సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)

సాయంత్రం : 6-0 హి ఎ కథలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-0 తె వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీతోత్సవం (మ రి) 9-0 ఆం వా, 9-15 లలిత్ సంగీత్ 9 30 సంగీతోత్సవం (మ రి) 11 00 వాతావరణ సూచన, సమాప్తి

మద్రాస్ - బి

211 8 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)

ఉదయం 6-45 మంగళ గానం 7-0 తె వా; 7-15 సంగీతమంజరి 7-30 తెలుగు కుటుంబానికి 8 0 ఆం వా 8 15 ప్రాం వా, 8 20 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12 00 కార్మికులకు (తమిళం) 12 30 ప్రసార సమాప్తి

1 00 కదంబం 1 30 ఆం వా 1-40 తమిళం 1-50 తె వా 2 0 మధురగీతం 2-10 ప్రసార సమాప్తి

సాయంత్రం 5-30 హిందూస్థాని సంగీతం 5-0 ఆం వా 6-03 ప్రాంతీయ తెలుగులో 6 20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ [తెలుగు], 6-35 సంగీతోత్సవం, 7-0 తె వా 7 15 వేణువు, 7-30 సంగీతోత్సవం 8-50 ఆంగ్లము 9-00 ఆం వా 9 15 రూపకం [ఆంగ్లం] 9 30 సంగీతోత్సవం 10 35 ప్రసార సమాప్తి

బొంబాయి ఆకాశవాణి కార్డిల్ (శ్రేయస్ కేషాలో భారతి పెన్సిలు కాండర్ కు క్రిష్టమస్ ఉత్సవాల సందర్భంలో 1500 యాచకులకు సంపాదనం

'జౌళి మిల్లులు మూసి వేయవద్దు

మిల్లు యజమానుల సంఘం విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబరు 24

మిల్లులనుంచి బట్టలు ఎక్కువగా విడుదలఅయ్యే మూడవలు వున్నందువల్ల మిల్లులో ఎనిమిది రోజులు మిల్లులుమూసివేయటానికి గాని పూనుకోవద్దని మిల్లు యజమానులకు భారత నూలు మిల్లుల సమాఖ్య కార్యవర్గం వేడుకుని విజ్ఞప్తి చేసింది.

దేశం అత్యవసర పరిస్థితి నెదుర్కొంటున్న నేటి పరిస్థితిలో ఇటువంటి పని చేయటంవల్ల పరిశ్రమ సమస్య తీవ్రతరమవుతుందనికూడా కార్యవర్గం తెలియజేసింది.

మిల్లుల్లో పేరుకుపోయిన వస్త్రాల నిల్వలకల్ల, ఏర్పడిన సమస్యలను గురించి కార్యవర్గం చర్చించింది

దేశంలోని ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం పుట్టించేటట్లు మెరుగైన పరిపాలన నెలకొల్పటానికి, వర్తకులనుండి వసూళ్లకోసం డిమాండ్ ఇవ్వడం పూర్వపు స్థాయికి చేరుకుంటుందని కార్యవర్గం ఆశాభావం వెలిబుచ్చింది

మిల్లులకు ప్రస్తుతంవున్న ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడటానికి, వాటికి సహాయం పడటానికి కార్యవర్గం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలూ తమ తమ ప్రాంతాల్లోని మిల్లులకు అవసరమైన ధన సహాయం గ్యారంటీ కల్పించాలని సూచ కార్యవర్గం అర్థించ దలచుకొన్నది

బట్టల రవాణాపై వున్న ఆడ్డంకులన్నిటినీ తొలగించ వలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్నీ, రాష్ట్ర ప్రభుత్వాలనూ కార్యవర్గం కోరింది.

ప్రతిమిల్లూ కనీసపుపెట్టుబడిని కొంత ఉంచుకోవాలన్న భారత ప్రభుత్వ ప్రతిపాదనను అమలులో పెట్టకపోవటమనేది తీవ్రతర సమస్యలు కొన్ని రకాలకు ధరలు పెరగటంలేని సమస్యను తలెత్తుతోందేగాని, పెల్లల సమస్యమాత్రం పరిష్కారంకాదని తెలియజేసింది

ప్రభుత్వంపట్ల పత్రికల సహకార వైఖరి

కేంద్ర సమాచారశాఖమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రశంస

న్యూఢిల్లీ డిసెంబరు 24

నేడేర్పడిన అసాధారణ పరిస్థితుల్లో మొత్తంమీద పత్రికలన్నీ ప్రభుత్వంతో సహకరించాయనీ, రేడియో, సమాచార శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ ప్రకటించారు

"ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా" వార్తా సంస్థ ఉద్యోగులసమాఖ్య ఎదట వార్తి కోత్సవ సభలో శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు

"పత్రికా స్వాతంత్ర్యాన్ని సంరక్షించాలనే మేము వాంఛించుకున్నాం అయితే మనప్రజల మనోనిబ్బరాన్ని పడలించే వార్తలకుగాని యుద్ధ కృషిని ఆటంకపరిచే విషయాలకుగాని పత్రికలు ప్రచురించడాన్ని అంగీకరించజాలం"

ఈనెల 19వ తేదీనుండి పనిచేస్తున్న పత్రికా సలహా కమిటీ, ప్రభుత్వ పత్రికా వ్యవహారాల ప్రధాన సలహాదారుడు పత్రికలలో వచ్చే వార్తలను వ్యాసాలను పరిశీలించి అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలనుగురించి సిఫారసు చేస్తారని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

"ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పి టి ఐ) సంస్థ ఉద్యోగులు చేస్తున్న "కాలాన్ని" మంత్రి తన ప్రశంసలను అందచేశారు

ఈ వార్తాసంస్థ ఇంకా శక్తివంతమైనదిగా అభివృద్ధి చెందాలని తాను అభిలషించుకున్నా నన్నారు. ఆలిండియా రేడియో, వార్తాపత్రికలన్నీ తమకు కావలసిన వార్తలకోసం ప్రధానంగా పి టి ఐ మీదనే ఆధారపడుతున్నాయని ఆయనన్నారు

విదేశాల్లోని యింకా ఎక్కువ ప్రతినిధులను నియమించాలని కోరారు

రెండు లోపాలపాటు జరిగే ఈ ఎన్నికలు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎ టి ఐ ఉద్యోగుల ప్రతినిధులు హాజరయ్యారు సభకు పార్లమెంటు సభ్యుడూ, పంజాబు మాజీ విద్యామంత్రి అయిన శ్రీ అమర్ నాథ్ విద్యాలంకార్ అధ్యక్షత వహించారు

శ్రీ విద్యాలంకార్ తన అధ్యక్షోపన్యాసంలో పి టి ఐ వార్తాసంస్థ ప్రతికార్యజమానుల కంట్రోలులో వున్నప్పటికీ నిజానికది జాతీయ సంస్థ అని అన్నారు పి టి ఐ బోర్డును యింకా విశాల ప్రాతిపదికపై నిర్మించాలన్నారు

ఇలాంటి వార్తాసంస్థపై ప్రత్యక్షంగా ప్రభుత్వ కంట్రోలు వుండాలన్న భావానికి తాను వ్యతిరేకము, అలా వుండటం పత్రికా స్వేచ్ఛకు భంగకరమనిఅన్నారు

బడా పెట్టుబడిదారుల కంట్రోలు

ఆదరణలో నేడు వార్తాసంస్థపై బడా పెట్టుబడిదారులకు పూర్తి కంట్రోలు వుందని అది నిజమైన ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరమైనవిషయమని ఆయన అన్నారు ఇందుకు పరిష్కారమార్గంగా ఆయన ఒక సూచన చేశారు మేనేజింగ్, కంట్రోలింగ్ బోర్డులో పత్రికా యజమానుల ప్రతినిధులతో పాటు కొంతమంది స్వతంత్ర భావాలు గల వ్యక్తులు, ఉద్యోగుల ప్రతినిధులు తగినంతమంది వుండాలన్నారు

శ్రీ గోపాలరెడ్డిగారు ఈ విషయమై మాట్లాడుతూ పి టి ఐ బోర్డు డైరెక్టర్లు సాధ్యమైనంతవరకు ప్రజలకు ప్రాతినిధ్యం వహించేవారుగా ఉండాలని ప్రభుత్వం భావించుకున్నదన్నారు అయితే ఆ బోర్డులో ఎవరుండాలనే విషయం వివరాలకు సంబంధించినదనీ, మొత్తంమీద విస్తృతకర మార్పులను తీసుకొనివచ్చేటంత ఏదీ చేయరాదని ఆయన అభిప్రాయం వెలిబుచ్చారు

దేశంలో ఒక వార్తాసంస్థకంటే ఎక్కువ వుండాలనే ప్రెస్ కమిషన్ సిఫార్సును గురించి ఆయన ప్రస్తావించి, బహుశా త్వరలోనే పి టి ఐకి కీలకతమైన పోటీదారీ సంస్థ రావచ్చునని అన్నారు.

పి టి ఐ వార్తాసంస్థ దిన వార్తా పత్రికలకు సరఫరాచేసే వార్తా సంస్థగా మారాలని శ్రీ గోపాలరెడ్డి కోరారు

అంతకు ముందు ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బి ఆర్ కాట్జూ ప్రతినిధులను, యితర పెద్దలను ఆహ్వానించుకూ ప్రసంగించారు పి టి ఐ వార్తా సంస్థను ఒక పబ్లిక్ కార్పొరేషన్‌గా మార్చాలని ఆయన కోరారు

పి టి ఐ ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ డి ప్రభు ఉద్యోగుల తరఫున ఏడు చేయి రూపాయలను జాతీయ రక్షణ నిధికి సమర్పించారు.

మహాఎధికు తమ శుభాకాంక్షలను తెలుపుతూ ఉపాధ్యక్షుడు డాక్టర్ జకీర్ హుసేన్, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా, పి టి ఐ చైర్మన్ శ్రీ ఎ బి జాయర్ గార్లు నందే శాలను పంపించారు

ప్రభుత్వోద్యోగుల సహకార డిపోలు

వాడకపు వస్తువుల సరఫరాకు వచ్చేజనవరినుంచి రాజధానిలో పారంభం

హైదరాబాద్, డిసెంబరు 24

ప్రభుత్వోద్యోగుల సహకార డిపోలు వచ్చే జనవరి మొదటి వారంలో జంటనగరాలలోగల వివిధప్రాంతాలలో పది డిపోలద్వారా నిత్యావసరమైన వాడకపు వస్తువులను ఉద్యోగులకు సరఫరా చేస్తాయని నేడిక్కడ తెలియవచ్చింది

సం కాంతివాడు ఒక పత్రికా విలేకరితో మాట్లాడుతూ ఈ పథకాన్ని అమలు జరపడానికి 15 మంది సభ్యులతో ఒక డైరెక్టర్ల బోర్డు ఏర్పాటుచేయబడింది ఈబోర్డులో వివిధ ఉద్యోగుల సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉన్నారు దీనికి శ్రీ ఏ జస్ యస్ మూర్తి అధ్యక్షులుగా, శ్రీ యు వి కృష్ణ శాస్త్రి కార్యదర్శిగా, శ్రీ యుతులు ఎ కామేశ్వరరావు సురేంద్ర నాథ్ భిద్రయ్యగార్లు ఉపాధ్యక్షులుగా ఉన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని అవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరోధించడానికి ప్రభుత్వం ఈ చిన్నతరహా పథకాన్ని మంజూరుచేసిన విషయం పాఠకులకు విదితమే

అనేక జిల్లా ప్రధాన కేంద్రాలలో కూడా ప్రభుత్వం ఈ డిపోలను ఏర్పాటు చేసింది వివిధ ప్రభుత్వోద్యోగుల సంస్థల కార్యకర్తలు శ్రీయుతులు ఎ శ్రీరాములు, రాజగోపాల్, తోట ఆనందరావు, కృష్ణప్ప మొదలైన వారంతా రాష్ట్రంలోని తొలిమొదటి ఇలాంటి డిపోలను ఏర్పాటుచేయించే నిమిత్తం జిల్లాలలో సంచారం చేస్తున్నారు

తాడేపల్లి ప్యారీ కంపెనీ యూనియన్ కార్యదర్శిపై దౌర్జన్యం

తాడేపల్లి డిసెంబరు 23

గుంటూరుజిల్లా తాడేపల్లి పారీ కంపెనీ స్టాఫ్, వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ డి కృష్ణ సుబ్బారావుగారి ఫ్యాక్టరీకుండి ఇంటికి సైకిల్ పై వెళ్లుచుండగా 14వ తేదీ కృష్ణా కెనాల్ గేటువద్ద భీమిరెడ్డి శివారెడ్డి మరికొందరు ఆయనను బందుపూరుమీదికి కొట్టారు వారు కత్తి, పోలీసుస్టేషన్‌కు రిపోర్టు చేశారు సుబ్బారావుగారిని మంగళగిరి ఆస్పత్రికి తీసుకు ఈ దౌర్జన్యం మానిన తర్వాత యూనియన్ కార్యకర్తలు భయపడుతున్నారు.

యూనియన్ కార్యకర్తలు ప్రతి కోలు ఉద్యోగుల నిమిత్తం విజయవాడ నుండి ఫ్యాక్టరీకి రావలసి వున్నది తిరిగి రాత్రుళ్లు ఒంటరిగా ఇంట్లకు వెళ్ళవలసివున్నది ఇందువల్ల వారు భయపడుతున్నారు.

"ఏడెన్ నుండి బ్రిటిష్ వారిని తరిమేవరకు పోరు సాగుతుంది"

— నాజర్

కైరో, డిసెంబరు 23

ఈరోజు నుండి ముఖ్యంగా ఏడెన్ నుండి బ్రిటిష్ వారిని పూర్తిగా తరిమివేసే వరకు అరబ్బు ప్రజల పోరాటం కొనసాగుతుంది అని, ఐక్య అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్, నేడు పోర్టు సయీద్‌లో ప్రసంగిస్తూ అన్నారు.

బ్రిటన్, ఫ్రాన్స్ ఇజ్రాయిల్ దేశాలు మూడూ కలిసి, సూయజ్ ప్రాంతంపై జరిపిన దండయాత్ర నెదుర్కొని ఈవిజయం సాధించినదాటి ఆరవ వార్షికోత్సవం సందర్భంలో నాజర్ ఈ సందేశాన్నిచ్చారు. ఈ సందేశాన్ని కైరో రేడియో ప్రసారం చేసింది.

భాసాసాక్ క్షత్రియ మహాసభ వార్షికం

విజయవాడ, డిసెంబరు 26

ప్రస్తుత అత్యవసర పరిస్థితుల దృష్ట్యా 1962 జనవరి 1 నుండి జరుపవలసిన ఆంధ్ర ఎడిక్ భాసాసాక్ క్షత్రియ మహాసభను ఆపుచేసి వేయటం జరిగింది అని శ్రీ జి వెంకటేశ్వరావు ప్రకటించారు

కార్మిక, కమ్యూనిస్టు నాయకుల అరెస్టు

దేశరక్షణకు ఉపయోగపడదని పోర్టర్సు యూనియన్ తీర్మానం

విజయవాడ, డిసెంబరు 25

ప్రభుత్వ విధానాలను బలపరుస్తూ, దేశరక్షణ కార్యక్రమాలకు తోడ్పడుతున్న కార్మిక, కమ్యూనిస్టు నాయకులను అరెస్టుచేసి, నిర్బంధించటం దేశరక్షణ కార్యక్రమాలను బలహీనపరుస్తుందనీ, అరెస్టు చేసిన వారినందరినీ వెంటనే విడుదలచేయాలనీ కోరుతూ యిటీవల యిచ్చిన సమావేశపు పట్టాన్ని ఆర్ టి సి డిపో లైసెన్సుడు పోర్టర్సు సర్వసభ్య సమావేశం తీర్మానించింది సమావేశానికి డిపో మేస్త్రీ శ్రీ వేణు అధ్యక్షత వహించారు

జిల్లా పోర్టర్సు యూనియన్ కార్యదర్శి శ్రీ శీరపు అప్పారావు ప్రసంగిస్తూ దేశానికి రక్షణ దళాలను నిరోధించారు. ఈ క్షుద్ర కొలంబోలో సమావేశమైన అనుదేశాల సూచనలు భారతి, చైనా దేశాలు అంగీకరించాలని విజ్ఞప్తి చేశారు

దేశరక్షణ నిధికి రేకి రూపాయలు యివ్వడానికి కూడా తీర్మానించారు

తటస్థ సహజీవన విధానాలను విడనాడరాదు

విశ్వభారతి విద్యార్థుల సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగం

శాంతినికేతన్, డిసెంబరు 24

భారతదేశం తటస్థ విధానాన్ని శాంతియుత సహజీవన విధానాన్ని విసర్జించడం తప్పని, ప్రధాని శ్రీ నెహ్రూ నేడిక్కడ చెప్పారు భారతదేశం తటస్థ విధానాన్ని విడనాడితే అది మన బలహీనతకు విదర్శనం కావచ్చునని కూడా ఆయన అన్నారు.

విశ్వభారతి విశ్వవిద్యాలయ విద్యార్థులూ, ఉద్యోగుల సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, ప్రస్తుత చైనా దాడి దృష్ట్యా భారతదేశం తటస్థ విధానాన్ని విడనాడాలని కొందరు భావిస్తున్నారన్నారు భారతదేశం ఈ తటస్థ విధానాన్ని కాక, మరే యితర ఏధానాన్ని అనుసరించినా, యావత్ ప్రపంచానికే విఘాతకరమైన ఘటన అవుతుందని తన అభిప్రాయమన్నారు శ్రీ నెహ్రూ

శ్రీ నెహ్రూ యింకా యీ విధంగా చెప్పారు:

[illegible] అత్యధికపరిణామాలతో భారతదేశానికి సహకరించిన ఇంగ్లాండు, అమెరికాలాంటి దేశాలకు మనకు విజ్ఞులు కాని భారతదేశ తటస్థ విధానంలో మార్పు తేలేదు [illegible]

భారతదేశం స్వతంత్రం కాకముందు నుండే తటస్థ విధానాన్ని అవలంబిస్తోంది ఆ విధానాన్ని మన దేశమే కాదు మార్చకూడదు ఎందువల్లనంటే, అలా మార్చడమంటే, భారతదేశం తన వ్యక్తిత్వాన్ని కోల్పోతుంది

చైనాతో యుద్ధం కాలుగైకు సంవత్సరాలు కొనసాగవచ్చునని అన్నారు 20వ శతాబ్ది, చైనా ప్రభుత్వం యుద్ధ నిరసన ప్రతిపాదనలు చేసిందంటే దాని అర్థం, యుద్ధం ఆగిపోయిందని కాదు ప్రతిరంగంలోనూ, దేశాన్ని బలవత్తరం చేయడానికి వ్యక్తి దొరికింది ఈ విషయం లో, విద్యార్థులూ, యువకులూ కీలకమైన పాత్రను నిర్వహించవచ్చు

మహాత్మా గాంధీ, టాగూరు మనకు నేర్పిన "ధర్మపోరాటం" అనే పాఠాన్ని ప్రజలందరూ జ్ఞాపకం పెట్టుకోవాలని శ్రీ నెహ్రూ కోరారు ఈ పాఠాన్ని దేశం నలుమూలలా వ్యాపింపచేయడం ఈ విశ్వవిద్యాలయ విద్యార్థుల కర్తవ్యం

జాతీయ గీతం ఆలాపించడంతో సమావేశం పూర్తయింది

భారతదేశ శాంతి విధానం

కార్డిల్ ప్రశంస

బొంబాయి, డిసెంబరు 24

భారతదేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న ప్రటికీ శాంతి విధానానికే కట్టుబడి ఉన్నట్లు తన పర్యటనలో గమనించానని యుగోస్లావియా ఉపాధ్యక్షులు కార్డిల్ నేడిక్కడ అన్నారు

మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ యుగోస్లావియాలో ఉపాధ్యక్షులు గౌరవార్థం విందుచేసిన సందర్భంలో ఆయన ఇంకా ఇలా అన్నారు

"ఉత్తర సరిహద్దులలో కుర్చణను బలవంతంగా రుద్దటం" అందువల్ల భారతదేశం క్లిష్ట సమస్యలను ఎదుర్కొనటం తనకు చాలా బాధాకరంగా ఉన్నదని ఆయన అన్నారు పైగా భారతదేశానికి యుగోస్లావియాకు భావాలలో పోలికలు వుంది దేశ గౌరవానికి, ప్రయోజనాలకు తిగ్గకుండా భారతదేశం అన్నిసమస్యలను పరిష్కరించుకోగలదని తాను దృఢంగా విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

"ప్రజలు బహుకండమైన విషయాలను సాధించినము" కర్యటలలో ఎక్కడకు వెళ్ళినా గోచరిస్తుందని కార్డిల్ పేర్కొన్నారు.

తటస్థ విధానంపై గోష్ఠి

తిరువనంతపురంలో ఏర్పాటు

తిరువనంతపురం, డిసెంబరు 24

ఇక్కడ రెండవరోజులో రాష్ట్రవ్యాపితంగా ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తలతో ఏర్పాటు చేయడానికి కేరళ కాంగ్రెసు కమిటీ నిర్ణయించింది

"తటస్థ ప్రజాస్వామ్యం - సోషలిజం నిర్మాణం" అనే అంశంపై గోష్ఠి ఉంటుందని కె పి సి సి అధ్యక్షులు కె గోవిందమేనన్ ఈరోజు విలేకరులతో అన్నారు అది బహుశా ఆల్పేయి దగ్గర జరగవచ్చునన్నారు కె పి సి సి అనుబంధ సంస్థలు, యువజన కాంగ్రెసు సభ్యులు కూడా పాల్గొనవచ్చునన్నారు.

బ్లిట్జ్ పత్రికపై కేసు కొట్టివేత

బొంబాయి, డిసెంబరు 24

"బ్లిట్జ్" పత్రిక సంపాదకులు శ్రీ ఆర్ కె కరంజియా తేలికగా కోర్టు ధిక్కార పిటిషన్‌ను ఉపసంహరించుకోవడం తో కోర్టు కొట్టివేసింది

కాశ్మీరు కుట్రకేసుకు సంబంధించిన విషయంపై 1958 మే 24 సంచికలో వ్యాఖ్యానించుకూ ఒక వ్యాసం ప్రచురించడంపై, ఆ పత్రికపై కోర్టు ధిక్కారం క్రింద కేసు వస్తుందని ఆ పిటిషన్‌లోని సారాంశం

ప్రముఖ క్రికెట్ ఆటగాడు ముస్తాక్ అలీ సహకారం త్రివేణిలో క్రికెట్ పోటీ ఒకటి ఏర్పాటు చేయడానికి నిర్ణయించింది

శ్రీ నెహ్రూను దించాలని చూసేవారిని కనిపెట్టి ఉండాలి:

బీహారు ముఖ్యమంత్రి హెచ్చరిక

పాట్నా, డిసెంబరు 24

మాజీ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ ఎదవీచ్యుతుడు కావడానికి కారకులైనవారే, ప్రధాని నెహ్రూను కూడా గద్దెనుంచి దింపడానికి చూస్తున్నారని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ బినోదానంద్ ఝా నేడిక్కడ అన్నారు

బ్లాకు డెవలప్‌మెంటు ఉద్యోగుల సమావేశంలో శ్రీ ఝా ప్రసంగిస్తూ, ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో దేశాన్ని నడుపగలిగేవాడొక్క ప్రధాని నెహ్రూయే నీ, అట్టి నెహ్రూను దించాలని చూచేవారి కుతంత్రాలను ప్రజలు కనిపెడుతూ, జాగరూకతతో వుండాలనీ హెచ్చరించారు.

కచ్చేజనవరినుండి, దేశరక్షణ నిధి గ్రామపంచాయతీలద్వారా సేకరించబడుతుందని ఆయన ప్రకటించారు బ్లాకు డెవలప్‌మెంటు ఉద్యోగులకూ, తదితర ప్రభుత్వోద్యోగులకూ ఈ రక్షణ నిధి సేకరణ కార్యక్రమం వర్తింపజేయబడదని సూచించారు

వార్తా పత్రికల్లో అడ్వర్టయిజు మెంట్లు

పరిమితం చేయాలన్న ప్రతిపాదనపై శ్రీ దివాకర్ కంగారు

బెంగుళూరు, డిసెంబరు 24

వార్తా పత్రికల్లో అడ్వర్టయిజుమెంటులకు ఉపయోగించేస్థలాన్ని 40 శాతానికి పరిమితం చేయాలంటూ సమాచారశాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి జలంధర్‌లో నిన్నప్రసంగానికి తొలిగ్రామంతి చెందానని భారత-ప్రెస్ట్రా వార్తా పత్రికలసంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్ ఆర్ దివాకర్ నేడిక్కడ ప్రకటన చేశారు

ఈ విషయమై మంత్రికి తాను రాసిన టెలిగ్రాము సంపించానని కూడా అందులో ఆయన తెలిపారు

వార్తా పత్రికల ఆర్థికవ్యవస్థకు కల్లోల పరచే అలాంటి చర్య తీసుకోవడం మంత్రి ప్రత్రికా సంస్థలను సంప్రతించాలని ఆ టెలిగ్రాములో కోరారు.

మంత్రి తలపెట్టిన ఈ "అసాధారణ చర్య" విషయమై మాట్లాడేందుకు పత్రికా యజమానుల ప్రతినిధులతో కూడిన ఒక ప్రత్యేక కార్యవర్గం మంత్రి వద్దకు వెళ్ళగలదని కూడా ఆయన సూచించారు

పత్రికలపై యాజమాన్యం

శ్రీకృష్ణమీనన్ అభిప్రాయం

మద్రాసు, డిసెంబరు 24

సమాచార సాధనాలపై యాజమాన్యం ఎవరిది ఉండాలన్న సమస్యను ఇంతవరకూ ఎవరూ పరిష్కరించలేదనీ, ప్రజాస్వామ్యానికిదొక పెద్ద సమస్యగానే వుందనీ మాజీ రక్షణమంత్రి శ్రీ వి కృష్ణమీనన్ నేడిక్కడ జరిగిన దక్షిణ భారత పాత్రికేయుల సంఘ సమావేశంలో అన్నారు.

ప్రొడ్యూసర్లకూ, పాత్రికేయులకూ డిస్ట్రిబ్యూటర్లకూ పత్రికలపై యాజమాన్యం వుండాలని తన అభిప్రాయమనీ, తన అభిప్రాయ ప్రకారం యాజమాన్యం వుండాలంటే ఒక ప్రత్యేక తిరగబడే సంస్థ అవసరమనీ శ్రీ కృష్ణమీనన్ అన్నారు కొద్దిమందికే ధనాన్ని చేసి, సహకార సంఘ రూపంలో పత్రికలను నిర్వహించలేమన్నారు.

అడ్వర్టైజింగ్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుని ఎన్నిక

17-12-1962న బొంబాయిలో అడ్వర్టైజింగ్ ఏజెన్సీస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పక్షాన సాంవత్సరిక జనరల్ బాడీ సమావేశములో కార్డిల్ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ (పై) లిమిటెడ్ కలకత్తా, మేనేజింగ్ డైరక్టరు శ్రీ యస్ యస్ బెనర్జీ అధ్యక్షులుగా ఎన్నికైనారు కొత్త కార్యనిర్వాహక వర్గంగా ఈ క్రింగివారు ఎన్నికైనారు శ్రీ హారీస్ కె కె - ఉపాధ్యక్షులు (కేడల్ అడ్వర్టైజింగ్ సర్వీసు, పై) లిమిటెడ్, బొంబాయి, శ్రీ వి యస్ జోషీ సెక్రటరీ, శ్రీ ఆర్ అహ్మద్ (లింటాస్ లిమిటెడ్, బొంబాయి), శ్రీ కె లక్ష్మీనారాయణ్ (కిర్లోస్కర్ పబ్లిసిటీ లిమిటెడ్ మద్రాస్), శ్రీ యస్ ఆర్ సుబ్రహ్మణ్యన్ అడ్వర్టైజింగ్ పై) లిమిటెడ్, న్యూఢిల్లీ, శ్రీ టి యస్ రామన్ (బి దత్తా & అండ్ కో బొంబాయి), శ్రీ కె మింతీయా (గ్రేస్ అడ్వర్టైజింగ్ సర్వీస్ ఏజెంట్సు బొంబాయి), శ్రీ జి కోసు (ఇండియన్ పబ్లిసిటీ బ్యూరో పై) లి, కలకత్తా, శ్రీ కె ప్రసాద్ (సెంట్రల్ పబ్లిసిటీ సర్వీసు, కలకత్తా)

నిష్శుల్క మాధ్యమిక పాఠశాల టీచర్ల తొలగింపు

శాసనమండలిసభ్యులు శ్రీ వి సి. రాఘవాచారి ప్రభుత్వపు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 24

ఇక్కడ ఖైరతాబాద్‌లో నిష్శుల్క హిందీ తెలుగు మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల తొలగింపుపై శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీయుతులు వి ఎ, రాఘవాచారి, ఎ నర్సింగరావుగార్లు ఒక ప్రకటనచేస్తూ పాఠశాలమేనేజ్మెంటువారుపాఠశాలల్లో పనిచేసేఉపాధ్యాయులందరినీ, ఏ కారణం చూపకుండా, ముందు నోటీసు యివ్వకుండానే తొలగించి, వారి స్థానంలో క్రొత్తవారిని నియమించారని, ఇది చాల అన్యాయమని తెలియజేశారు తొలగింపబడిన ఉపాధ్యాయులు కొంతకాలంక్రితం, మేనేజ్‌మెంటువారు తమ తమ తక్కువ వేతనాలు యిస్తూ, ఎక్కువ వేతనాలిచ్చినట్లుగా సంతకాలు చేయించుకొంటున్నారని, పాఠశాల పరిపాలనలో అనేక అవకతవకలు జరుపుతున్నారని, ప్రభుత్వానికి, విద్యాశాఖాధికారులకూ తెలియచేశారని ఈ ప్రకటనలో వివరించారు.

ఉపాధ్యాయుల ఇబ్బందులు ఈ నాటికీ తీర్చకపోగా, పైగాతన అక్రమాలన్నిటిపై విచారణ జరుగుతున్నదని చెబుతూనే, మేనేజ్‌మెంటువారు పాఠశాలను ఒకే నెల రోజులపాటు మూసివేసి, అటుపిమ్మట కొత్త ఉపాధ్యాయులతో తెరచి నడిపించటం అక్రమమని వారన్నారు.

మేనేజ్‌మెంటువారు ఈస్కూళ్ళుగా మొత్తం పదిమంది ఉపాధ్యాయులని నిరంతరంగా తొలగించినందువల్ల వీరంతా ఇబ్బందులకు గురయ్యారని, అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం కలిగించుకొని, పాఠశాలమేనేజ్‌మెంటువారు తొలగించబడిన యీ పదిమంది ఉపాధ్యాయులను తిరిగినియమించేటట్లు చూడాలని వీరి ప్రకటనలో కోరారు.

ఎయిడెడ్ విద్యా సంస్థల వ్యయంతో కూడిన స్కీములు

ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వాయిదా వేసుకోవాలని ప్రభుత్వాదేశం

హైదరాబాద్, డిసెంబరు 24

ప్రస్తుత క్లిష్టదశలో ఎయిడెడ్ విద్యా